
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 154 | ది.19-9-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 154 | Date : 19-9-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# రేపు విశాఖలో ఆవిష్కృతం కానున్న చారిత్రక ఘట్టం

## విశాఖలో రేపు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులతో పట్టాలివ్వనున్న సీఎం
- 28,445 కుటుంబాలకు ఇంటి హక్కు
- 399 ఎకరాల్లో 19,33,853 చదరపు గజాల క్రమబద్ధీకరణ
- 40 ఏళ్ల పెండింగ్ సమస్యకు పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం
- పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలన్న కలను సాకారం చేసేందుకు విశాఖ వస్తున్నా అంటూ సీఎం ట్వీట్



**అమరావతి,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** 40 ఏళ్లుగా తమ ఇళ్లపై పూర్తి హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల సాకారం కానుంది. విశాఖపట్నం వేదికగా శనివారం చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవుతోంది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని ఏళ్లుగా నివసిస్తున్న 28,445 కుటుంబాలకు ఆ స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హక్కుదారు పట్టాలను పంపిణీ చేయనున్నారు. దీని విలువ రూ.8,874 కోట్లు. మొత్తం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరిస్తూ 19,33,853 చదరపు గజాలను పేద కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు. విశాఖలో ఇంత పెద్ద ఎత్తున క్రమబద్ధీకరణ చేపట్టి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి. ఇల్లు నిర్మించుకుని దశాబ్దాలుగా అందులో నివసిస్తున్నా.. ఆ ఇంటి స్థలంపై పూర్తి హక్కు లేకపోవడం అనేక కుటుంబాలను వేధిస్తోన్న సమస్య. పట్టా లేకపోవడంతో ఆస్తిని పూర్తిస్థాయిలో అనుభవించలేని పరిస్థితి.. బదలాయించుకోక... భవిష్యత్తుపై భరోసా లేకపోవడం వంటి సమస్యలకు కూటమి ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టింది. శనివారం సీఎం చంద్రబాబు చేపట్టనున్న ఇళ్ల పట్టాల పంపిణీతో ఇన్నాళ్లూ పడిన కష్టాలు గట్టెక్కనున్నాయి. విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపద, ఆత్మగౌరవం, భరోసా కల్పించేలా అంగరంగ వైభవంగా విశాఖలో ఇళ్ల పట్టాల పంపిణీని ప్రభుత్వం చేపట్టనుంది.

**ఇల్లే కాదు... ఇంటిపై హక్కూ ఉండాలి..** పేదవాడికి ఇల్లు ఉండడమే కాదు... ఆ ఇంటిపై పూర్తి హక్కు ఉండాలన్నది ప్రభుత్వ విధానం. దానికి అనుగుణంగానే 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించింది.. కొన్ని జీవోలను కూడా జారీ చేసింది.. కొంత మందికి పట్టాలు ఇచ్చింది. అయితే ప్రభుత్వం మారడంతో ఆ సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం దక్కలేదు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం మళ్లీ ఈ సమస్యపై దృష్టి సారించింది. సీఎం చేపట్టిన జిల్లా సమీక్షల్లో కూడా ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ ద్వారా హక్కులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపుతూ విశాఖలో భారీ స్థాయిలో పట్టాల పంపిణీకి రంగం సిద్ధమైంది.

**మండలాల వారీగా లబ్దిదారుల కుటుంబాలు..** ప్రస్తుతం విశాఖలో చేపడుతున్న క్రమబద్ధీకరణలో గాజువాక నుంచి భీమిలి వరకు పలు ప్రాంతాల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. విశాఖ రూరల్‌లో అత్యధికంగా 9,261 కుటుంబాలు లబ్ధి పొందనుండగా.. ములగాడలో 4,213, గాజువాకలో 4,353, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, ఆనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు.

**విశాఖ అభివృద్ధిలో పేదలకు భాగస్వామ్యం..** ప్రపంచస్థాయి నగరంగా విశాఖను అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో వేగం పెంచుతూ.. ఆ అభివృద్ధిలో సామాన్య కుటుంబాలను భాగస్వాములను చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్లోబల్ సంస్థలను విశాఖకు తీసుకురావడం, పెట్టుబడులు--ఉద్యోగ అవకాశాలను పెంచడం వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. పేద కుటుంబాలకు ఆస్తిపై హక్కు, భవిష్యత్తుపై భరోసా కల్పించడం ద్వారా అభివృద్ధి ఫలాలు సామాన్యుడి ఇంటి గడపకు చేరేలా చర్యలు చేపడుతోంది.

# రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ మోడల్

## పలు పథకాల్లో దేశంలోనే ప్రథమస్థానంలో తెలంగాణ

- రైతు నేస్తం సేవలను ప్రశంసించిన కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్
- 100 ఎపిసోడ్ల పూర్తి సందర్భంగా కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ
- రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఎఫ్ఎస్ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- పంటలకు ధర భద్రత కల్పించాలి.. కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- రైతు భరోసా కింద రూ.35,839 కోట్లు జమ 25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ



**హైదరాబాద్,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** హైదరాబాద్ హైటెక్‌సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో శుక్రవారం జరిగిన సదరన్ జోనల్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌధరి, దక్షిణాది రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, రైతు ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**పలు పథకాల్లో దేశంలోనే ప్రథమస్థానంలో తెలంగాణ..** రైతు సంక్షేమ పథకాల రూపకల్పన, అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని సదస్సులో ప్రస్తావనకు వచ్చింది. రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల అమలులో తెలంగాణ అనుసరిస్తున్న విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు ప్రతినిధులు కొనియాడారు.

**రైతు నేస్తం సేవలను ప్రశంసించిన కేంద్ర మంత్రి.. కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ..** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు నిపుణుల సలహాలను నేరుగా చేరవేసే ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇదే సందర్భంగా రైతు నేస్తం 100 ఎపిసోడ్ల పూర్తి సందర్భంగా రూపొందించిన ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కేంద్ర మంత్రి చౌహాన్ ఆవిష్కరించారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఎఫ్ఎస్ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ సేల్ ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్)ను రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే ఈ విధానానికి తెలంగాణ సానుకూలంగా స్పందించిందని, యూరియా యాప్ ద్వారా ఇప్పటికే సాధించిన విజయాన్ని ఈ కార్యక్రమానికీ కొనసాగిస్తామని వివరించారు.

**రూ.35,839 కోట్లు రైతు భరోసా..** రైతు భరోసా కింద ఎకరాకు ఏటా రూ.12 వేల చొప్పున అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రూ.35,839 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. 2026 వానాకాలంలో కేవలం తొమ్మిది రోజుల్లోనే 70.40 లక్షల పట్టాదారులకు రూ.8,759 కోట్లను నేరుగా ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

**25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ..** రైతు రుణమాఫీ కింద ఒక్కో రైతు కుటుంబానికి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని తెలిపారు.

దాదాపు 25 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా సుమారు రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

# అసెంబ్లీ (ఐకానిక్ భవనం) నిర్మాణానికి రూ.661 కోట్లకు పరిపాలనామోదం

- మలి విడత ల్యాండ్ పూలింగ్ రైతులకు కనీస కౌలు రూ. 40వేలు - రాష్ట్ర మంత్రి పి.నారాయణ.



**అమరావతి,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతి నడిబొడ్డున అత్యంత ఎత్తైన భవన నిర్మాణాల్లో ఒకటైన అసెంబ్లీ(ఐకానిక్ భవనం) స్పైర్(250 మీటర్లు) నిర్మాణానికి టెండర్లు పిలవడానికి రూ.661 కోట్లకు పరిపాలనామోదం ఇవ్వడం జరిగిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన 66వ సీఆర్డీఏ అథారిటీ సవ-ువేశం వివరాలను ఏపీ సచివాలయం లోని ప్రచార విభాగంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వెల్లడించారు.రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఒక వ్యక్తికి 135 లీటర్లు అందించడానికి అవసరమైన పైపుల సామర్థ్యం పెంపు, మెయిన్ డ్రైనేజీకి లింక్ డ్రైనేజీ పైపులు ఏర్పాటు, ఎన్ఎస్పీ(నెగోషియేటివ్ సెటిల్మెంట్ పాలసీ) తో కలిపి రూ. 1548 కోట్లు తో టెండర్లు పిలవడానికి పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్రంలో స్టాండర్డ్స్ ప్రైవేట్ స్కూల్స్ కూడా రాజధాని ప్రాంతంలో నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. అందులో భాగంగానే నలందా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ వారికి 5 ఎకరాలు కృష్ణాయపాలెంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఏడాదిన్నరలో స్కూల్ నిర్మాణం పూర్తవనుందని మంత్రి తెలిపారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణానికి నేలపాడులో 50 సెంట్లు భూమి కేటాయించడం జరిగిందన్నారు. ల్యాండ్ పూలింగ్ కు భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు కౌలు జరీబు అయితే రూ. 50వేలు, నాన్ జరీబు అయితే రూ. 40వేలు అందిస్తున్నామన్నారు. 2014-19 మధ్యలో భూ సమీకరణలో భాగంగా భూములు ఇచ్చిన ఎకరం కంటే తక్కువ ఉన్నా గతంలో వారికి రూ. 30వేలు ఇచ్చామన్నారు. రెండో విడత భూ సమీకరణ సందర్భంగా రైతుల విజ్ఞప్తి మేరకు వారికి కూడా కౌలు రూ. 40వేలు ఇవ్వడానికి అథారిటి అనుమతి లభించిందన్నారు. అక్టోబర్ చివరి నాటికి రెవెన్యూ సమస్యలను సైతం పరిష్కరించి ల్యాండ్ పూలింగ్ 80 శాతం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పి జి ఆర్ ఎస్ సమస్యలు జీరో శాతానికి చేరాలి

## -అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి సమస్యలు అన్నీ త్వరలో పరిష్కరించాలి



**నూజివీడు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర మంత్రి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్ కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఫిర్యాదులన్నీ ఒక్కొక్కటి పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజాదర్బార్లో మొత్తం 20 ఫిర్యాదులు రాగా 15 రెవెన్యూ, వాటిలో ఇతర సమస్యలు మంత్రి దృష్టికి రాగా కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం కాగా మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అధికంగా రెవిన్యూ వీటిలో ముఖ్యంగా పోతిరెడ్డిపాడు గ్రామానికి చెందిన పర్వతనేని మాధవరావు మాట్లాడుతూ మా పొలం నుండి పేడ పొగులు తరలిస్తుండగా కొంతమంది ఉద్దేశ పూర్వకంగా అడ్డుకుంటున్నారని న్యాయం చేయాలని అడుగుగా తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. హనుమంతుని గూడెం గ్రామానికి చెందిన సి, ఎచ్, కల్యాణి ఆర్, టి, సి, బసు మా గ్రామంలో ఆపడం లేదని బస్సు స్టాఫ్ ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే అధికారులకు తప్పని సరిగా హనుమంతుని గూడెంలో బస్సు ఆపాలని ఆదేశించారు. చొప్పరమెట్ల గ్రామానికి చెందిన సింహాద్రి వెంకట్రావు హౌస్ హోల్డ్ మ్యాప్ నుండి ఇబ్బంది ఉందని తెలియజేయగా వెంటనే పరిష్కరించమని అధికారులకు ఆదేశించారు. సుంకర స్వరాజ్యాలక్ష్మి కొంత మంది తమ పొలం ఆక్రమించి భోరు వేశారని తొలగించమని కోరగా అధికారులకు ఆదేశించారు. నూజివీడు పట్టణానికి చెందిన రాఖ, జరీనా బేగం, నజీమ్, వరలక్ష్మి, తదితరులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒప్పంద పద్ధతిలో 3 నెలలుగా శానిటేషన్ పనులు చేసినా కాంట్రాక్టర్ జీతం ఇవ్వడం లేదని పిర్యాదు చేయగా వెంటనే జీతం జమచేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వెంటనే అధికారులు ఆదేశించిన మంత్రివర్యులు. ఇలా నేరుగా ప్రజల్లో మమేకమై వారు చెప్పిన సమస్యలను క్షుణ్ణంగా ఆలకించి పరిశీలించి వెంటనే అధికారులకు ఆదేశిస్తున్న మంత్రివర్యులు తీరు చూసి ప్రజలు తమ హర్షాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి శాసనసభ్యులను, మంత్రివర్యులను మునుపెన్నడూ చూడలేదని వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాశీల్దార్ మున్సిపల్ కమిషనర్ ఫిరయ్య మరియు ఇతర ప్రభుత్వ అధికారులు ముసునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి రఘు, కూటమి నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (SENOR DIVISION) AT VIJAYAWADA**

S.O.P.No.16/2026

Between :

Tivari Syamala Devi ------------Petitioner

AND

**i.** Medisetti Rama Lakshmi, W/o. (Late) Tivari Naveen Prasad, D/o. Veerabhadra Rao, aged about 40 Years, Residing at D.No.5-21-92(1), B.C. COlony, Asirada, Lambasingi, Narasipatnam, Visakhapatnam District.

**ii.** HDFC Life Insurance Company Ltd., Rep. by its Authorized Signatory, Dr.No.38-8-45, Opp : All India Radio Station, MG Road, Labbipet, Vijayawada - 520 010

**iii.** TATA AIA Life Insurance Co.,Ltd., Rep. by its Authorized Signatory, 1st Floor, Dr.No.59-13-21, Beside Coastal bank Head Office, Gayathri Nagar, Vijayawada - 520 008

**iv.** NCC Limited, BESCOM - SCADA & RMU Project, represented by its Director, Resident of House No.176, KB Nilaya, 1st Floor, 5th Cross, 11th Main Road, Bikasipura, ISRO Layout, Bangalore - 560 078

పై ఉదహరించిన, పిటిషనరు వారు సక్సెషన్ సర్టిఫికేట్/వారసత్వ ధృవికరణ పత్రం జారి కొరుతూ, ఈ గౌరవనీయ న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో మరణించిన Naveen Prasad Tivari గారి పేరున ఉన్న Insurance Policies/PF నందు/ఇతర ఆర్థిక హక్కులకు సంబంధించి సక్సెషన్ సర్టిఫికేట్ జారి చేయవలెనని కోరబడింది. పై మరణించిన వ్యక్తికి సంబంధించిన ఆస్తులు లేదా ఆర్థిక హక్కులపై ఎవరికైనా వారసత్వ హక్కు, స్వాయ్య హక్కు అభ్యంతరం క్లెయిమ్ లేదా ఇతర ఏదైనా చట్టబద్ధమైన హక్కు ఉన్నట్లయితే వారు ది.28-09-2026న ఉదయం 10.30ని॥లకు పై ఉదహరించిన న్యాయస్థానంలో తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసిందిగా ఇందుమూలంగా తెలియజేయడమైనది. నిర్దేశిత గడవులోగా ఎటువంటి అభ్యంతరాలు, దాఖలు చేయని పక్షంలో, ఈ పిటిషన్ పై న్యాయస్థానం చట్ట ప్రకారంగా తగిన ఉత్తర్వులు జారి చేయబడునని తెలియజేయడమైనది.

Vijayawada
11-9-2026

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)**
**వాయిదా తేదీ : 28-09-2026**

**J.V.RAMANA,** Advocate
Ramalingeswarapet, Vijayawada Cell : 9849241918

**IN THE COURT OF THE 1st ADDL JUIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

O.S.NO.2392/2023

Between :

Sri Tej New Bio Supplements
Rep by its Proprietor,
K.V.V.Naga Chakradhar
-------Plaintiff

AND

M/s Teja Traders,
Rep by its Proprietor,
Koppineni Veeranjaneyulu,
Main Road, Kalipatnam-534281
Magalturu Mandal,
West Godavari.
-------Defendant

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై రికవరీ ఆఫ్ మనీ నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.22-9-2026వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున పై దావాలో ప్రతివాది పైన ఉదహరించిన శ్రీ కోర్టు వారి నందు ఉదయం 10.30 నిమిషములకు హాజరై ఆక్షేపణలు ఉన్నా తెలుపుకొనగలరు. లేనిచో పరోక్షమున తీర్మాణించబడును.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేదీ : 22-9-2026**

**A.SIMHA CHALAM**
Advocate for Plaintiff
Vijayawada
18-9-2026

**NOTICE**

**IN THE COURT OF THE III ADDL SENIOR CIVIL JUDGE:VIJAYAWADA**

F.D.P. NO: 4/2026
IN
O.S.NO: 145/2025

Between:
Nakka Achhiyyamma
-----------Petitioner
And
Mudraboyina Koteswra Rao
-----------Respondent

To

The Respondent Mudraboyina Koteswara Rao, S/o Ramachendra Rao, R/o D.No:10-13-13/6, Mallikharjunpeta, Vijayawada, Krishna District, Whereas the above named Petitioner filed the above numbered case against the Respondent for recovery of money. Therefore, you are hereby Noticed to appear before the Hon'ble court on 28-09-2026 at about 10.30 A,M, either in person or through Vakil and file your objections if any. Failing which, the matter will be decided in your absence making you Expartee.

**//By Orders of Court//**

**KOMMANTI DINAKAR**
**BELAGUBBA NAGA VENKATA SRINIVAS RAO**
**KALIDINDI KAMESWARI**
Advocates for plaintiff,
Kakinada
Kakinada Dist. AP.
Mobil: 9441857336

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉయ్యూరు**

I.A.No.1/2026 in O.S.No.1/2026

బిట్వీన్ :-
రాజులపాటి శివ రాంబాబు ----------పిటిషనర్
అండ్
గానుగపాటి రవి శంకర్ And 5 Others
-----------రెస్పాండెంట్లు/Respondents

టు:

1) గానుగపాటి రవిశంకర్, S/o మల్లికార్జున రావు
H.No.3-33-30/A, NGO కాలనీ, నరసారావుపేట, గుంటూరు జిల్లా. (R1)
2) గరికపాటి వెంకట రవి ప్రసాద్ S/o హనుమంతరావు,
D.No.52-1/9-4, ఎన్టీఆర్ కాలనీ గుణదల విజయవాడ (R3)
3) చిట్టూరి కార్తీక షణ్ముఖ ప్రియాంక D/o Late కృష్ణ కుమార్
D.No.3-228, ఉయ్యూరు,కృష్ణాజిల్లా. (R5)
4) నూకల ప్రమీల రాణి W/o వెంకట శేషగిరిరావు
D.No.1-44, యాకమూరు, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా. (R6)

పై నెంబరు I.A లో Respondents అయినా మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు Respondents అయినా మీకు ఈ వార్త పత్రిక ద్వారా తెలియజేయమని ది.23-10-2026 వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన అనగా 23-10-2026 ఉదయం గం.10.30ని॥లకు పై తెలిపిన కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పై నెంబరు దావాలో మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేదీ : 23-10-2026**

ఇట్లు : **పిరాట్ల గోపాలకృష్ణ**
**న్యాయవాది, విజయవాడ. సెల్ : 9032041242**

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉయ్యూరు**

ఓ.యస్. నెం.1/2026

బిట్వీన్ :-
రాజులపాటి శివ రాంబాబు ------వాది
అండ్
గానుగపాటి రవి శంకర్ And 5 Others ------ప్రతివాదులు

టు:

1) గానుగపాటి రవిశంకర్, S/o మల్లికార్జున రావు
H.No.3-33-30/A, NGO కాలనీ, నరసారావు పేట , గుంటూరు జిల్లా (D1)
2) గరికపాటి వెంకట రవి ప్రసాద్ S/o హనుమంతరావు,
D.No.52-1/9-4, ఎన్టీఆర్ కాలనీ గుణదల విజయవాడ (D3)
3) చిట్టూరి కార్తీక షణ్ముఖ ప్రియాంక D/o Late కృష్ణ కుమార్
D.No.3-228, ఉయ్యూరు,కృష్ణాజిల్లా. (D5)
4) నూకల ప్రమీల రాణి W/o వెంకట శేషగిరిరావు
D.No.1-44, యాకమూరు, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా. (D6)

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయినా మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు ప్రతివాదులు అయినా మీకు ఈ వార్త పత్రిక ద్వారా తెలియజేయమని ది.23-10-2026 వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన అనగా 23-10-2026 ఉదయం గం.10.30ని॥లకు పై తెలిపిన కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పై నెంబరు దావాలో మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేదీ : 23-10-2026**

ఇట్లు : **పిరాట్ల గోపాలకృష్ణ**
**న్యాయవాది, విజయవాడ. సెల్ : 9032041242**

## వినాయక చవితి పూజా కార్యక్రమంలో టూరిజం చైర్మన్ బాలాజీ





**విజయవాడ,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** విజయవాడ బెరంపార్క్ లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ కూడా వినాయక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ నాగ కృష్ణ చైతన్య, బెరం పార్క్ మేనేజర్ శ్రీనివాస్, పి.ఎస్.టూ చైర్మన్ పిడికిటి మహేష్ తదితరులు పాల్గొన్నారు .

## బీసీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థల పరిశీలన



**కాకినాడ,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం రమణయ్య పేట పంచాయతీ పరిధిలోని రాయుడు పాలెంలో నూతనంగా నిర్మించతలపెట్టిన బీసీ కమ్యూనిటీ హాల్ కొరకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థలాన్ని ఎమ్మెల్యే పంతం నానాజీ పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శ్రేణులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభయ విఘ్నేశ్వరుని సన్నిధిలో భజనామృతం



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో ప్రతిష్ఠించిన శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉమామహేశ్వరపురం శ్రీ ఆంజనేయ భజన బృందం సభ్యులు ఆలపించిన పలు భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తి పారవశ్యంతో సాగిన భజన కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు కోడెబోయిన బాబి, రాము, సతీష్‌తో పాటు ఉత్సవ నిర్వహణ సభ్యులు లంక ఆనంద్, బరగడ సోమసురేష్, కిష్టవరపు ప్రసాద్, విఘ్నేష్, రాయి రాఘవేంద్రరావు, రాయి రత్నాలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, భక్తులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నెమలి వాహనంపై కొలువుదీరిన విఘ్నేశ్వరుడు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్‌లో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. విజయవాడ రోడ్డులోని ఆర్టీసీ బస్‌స్టేషన్ సెంటర్‌లో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు బొకినాల సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 11 అడుగుల నెమలి గణపతి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గత ఐదేళ్లుగా వినాయక చవితి సందర్భంగా ఇక్కడ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బొకినాల సాంబశివరావు తెలిపారు. ఈ ఏడాది ప్రత్యేకంగా నెమలి ఆకృతిలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహం వద్ద నైవేద్యంగా సమర్పించేందుకు తల్లి స్వీట్స్ అధినేత కటకం నాగు 11 కిలోల స్వచ్ఛమైన లడ్డూను అందజేశారు. శుక్రవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జలసూత్రం తేజ, చందు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోతకమూరి బాబు, కమ్మిలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం...




**పెడన,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఖరీఫ్ 2026 సీజన్ కు గాను శుక్రవారం బ్రోమెడైయోలోన్ ఎలుకల మందును ఉపయోగించి పంట భూములలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగినది. విషపు ఎర తయారీ విధానాన్ని చేసి చూపించారు. హెక్టారుకు పది గ్రాములు చొప్పున 100 గ్రాముల విషపుఎర తయారీకి రెండు గ్రాముల బ్రోమెడైయోలోన్ మందును,96 గ్రాముల నూకలు,రెండు గ్రాముల నూనె కలిపి ఒక్కొక్క సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున పొట్లాలు కట్టి బొరియల్లో వేయవలసిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య కార్యాచరణ ప్రణాళిక ఏమనగా మొదటి రోజు పొలములోనూ, గట్లపైన,పోరంబోకు భూములలో ఉన్న ఎలుకల బొరియలు అన్నిటిని మట్టితో మూసివేయాలి. రెండో రోజు తెరుచుకున్న బొరియలను లెక్కించి వాటిని సజీవ ఎలుకల బొరియగా గుర్తించి వాటిలో బ్రోమెడయోలోన్ మందు కలిపిన ఎరను 10 గ్రాముల చొప్పున ఒక్కొక్క బొరియలో వేసి మూసివేయాలి. పదవరోజు మరలా తెరుచుకున్న బొరియలను గుర్తించి వాటిలో విషపు ఎరను మరలా పెట్టవలెను. 15వ రోజు తెరుచుకున్న ఎలుకల బొరియలను లెక్కించి ఎలుకల నివారణ అంచనా వేయాలి. ఈ విధంగా రైతులందరూ కూడా విషపు ఎరలను ఉపయోగించి సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క పొలంలోను సామూహికంగా నిర్వహించుకోవాలి అని తెలియపరిచారు అలాగే రైతులందరూ ఖరీఫ్-2026 కు సంబంధించి ఈ పంట మరియు వ- కేవైసీ నమోదు ప్రక్రియను తప్పనిసరిగా చేసుకోవాలని ఈ పంట ఈ కేవైసీ నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకములలో అర్హత వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.రమాదేవి మండల వ్యవసాయ అధికారి నూరున్నీసా గ్రామ రైతులు,వ్యవసాయ సహాయకులు కోటేశ్వరరావు సరిత తదితరులు పాల్గొన్నారు..

## అభయాంజనేయుని సన్నిధిలో బాలశౌరి పుట్టినరోజు వేడుకలు





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జన్మదిన వేడుకలను శుక్రవారం హనుమాన్ జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చలమలశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ వల్లభనేని బాలశౌరి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ బలోపేతానికి, జనసేన పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. బాలశౌరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ బాలశౌరి కలిసి ఉన్న ఆరు అడుగుల నిలువెత్తు చిత్రపటాన్ని చలమలశెట్టి రమేష్ బాబు ఆవిష్కరించారు. అనంతరం దేవాలయం వద్ద జనసేన పార్టీ చిత్రపటంతో రూపొందించిన కేక్‌ను నాయకులు, కార్యకర్తల సమక్షంలో కట్ చేసి బాలశౌరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు లయన్ అట్లూరి శ్రీనివాస్, జనసేన నాయకులు అల్లాడశెట్టి నాగేశ్వరరావు, వడ్డి నాగేశ్వరరావు, షేక్ అహ్మద్, వడ్డి రాము, వడ్డి అశోక్ కుమార్, తాడి శ్రీనివాసరావు, పూషదపు వీర వెంకయ్య, వడ్డి తరుణ్, వడ్డి శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. వీర మహిళలు శింగవరపు సూర్యావతి, కొలసాని శివలీల, బండారు లక్ష్మీ ప్రసన్న, మద్దా జయరాణి తదితరులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### -సమస్యలు డీఈవో దృష్టికి ఆప్టా జిల్లా అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్



**అమలాపురం,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆప్టా ( ఏ పి పి టి ఏ ) జిల్లా అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్ కోరారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కో ఆర్డినేషన్‌య సమావేశంలో ఆయన ఉపాధ్యాయుల సమస్యలను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌కే మహబూబ్ భాషా దృష్టికి తీసుకువచ్చారు. డీఈవో ఎస్‌కే మహబూబ్ భాషా , ఏపీసీ మమ్మీ, ఉప విద్యాశాఖాధికారులు, డీసీఈబీ చైర్మన్, సీఎంవోతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘాల ప్రతినిధులు చర్చించారు. ప్రధానంగా యు డి ఐ ఎస్ ఇ లో వేరియేషన్స్ సమస్యలను సరళీకృతం చేయాలని ఆప్టా ప్రతినిధులు కోరారు. వేరియేషన్ల కారణంగా ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సులభతరమైన విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రశస్త, ×- జి ఓ టి కర్మయోగి, దీక్ష వంటి వివిధ యాప్‌లు, పోర్టళ్లలో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం, వీడియోలు వీక్షించడం, సర్టిఫికెట్లు పొందడం వంటి బోధనేతర పనుల భారం ఉపాధ్యాయులపై పెరుగుతోందని తెలిపారు. దీనివల్ల పాఠశాలల్లో బోధనపై ప్రభావం పడుతోందని, ఈ పనులను తగ్గించి ఉపాధ్యాయులకు బోధనకు ఎక్కువ సమయం కల్పించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కాంప్లెక్స్ సమావేశాలను ఒకే రోజున నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణలో సమన్వయం లేకపోవడం వల్ల బోధనకు ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో అన్ని కాంప్లెక్స్ సమావేశాలను ఒకే రోజున నిర్వహించడం ద్వారా విద్యా కార్యకలాపాలకు అంతరాయం తగ్గుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం( ఎండిఎం ) బిల్లులను సకాలంలో విడుదల చేయాలని, పాఠశాలల్లో బోధన-- అభ్యసన ప్రక్రియకు అవసరమైన టి ఎల్ ఎం గ్రాంట్లు, ఎఫ్ ఎల్ ఎన్ మెటీరియల్స్‌ను వెంటనే అందించాలని కోరారు. అదేవిధంగా ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్‌కు సంబంధించిన రెమ్యూనరేషన్‌ను కూడా సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేసవి సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం అర్హత మేరకు సంపాదిత సెలవులు ( ఈ ఎల్ ఎస్ ) మంజూరు చేయాలని కూడా ఆప్టా ప్రతినిధులు కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నింటినీ సానుభూతితో పరిశీలించి, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని షబ్బీర్ హుస్సేన్ కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ నుంచి సానుకూల స్పందన ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆప్టా జిల్లా ప్రధాన కార్యదర్శి షాన్ వాజ్ హుస్సేన్ మాజింద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో సైన్స్ సెమినార్ కీలక పాత్ర

### -జిల్లా స్థాయి జాతీయ సైన్స్ సెమినార్ -- 2026




**కాకినాడ,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ ఆధ్వర్యంలో కాకినాడ పి.ఆర్. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా స్థాయి జాతీయ సైన్స్ సెమినార్--2026ను నిర్వహించారు. కాకినాడ జిల్లాలోని వివిధ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన 43 పాఠశాలల నుంచి 71 మంది విద్యార్థులు ఈ సెమినార్‌లో పాల్గొన్నారు. "ఇండియన్ ఎనర్జీ బాస్కెట్: పర్యావరణ సుస్థిర భవిష్యత్తుకు మార్గం" అనే అంశంపై విద్యార్థులు తమ ఆలోచనలు,శాస్త్రీయ పరిజ్ఞానం, సృజనాత్మకతను ప్రదర్శించారు. ఇంధన వనరుల వినియోగం, పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాధాన్యత, ఇంధన పొదుపు,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను శాస్త్రీయ దృక్పథంతో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త ఎస్.ఎస్.ఎస్. సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ, భారతదేశ భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చేందుకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంపొందించడంతో పాటు ఇంధన పొదుపు,పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశీలనా దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో ఇటువంటి సైన్స్ సెమినార్లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి (ఇన్‌చార్జి) కేసరి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా సమన్వయకర్త సి.హెచ్. కిరణ్ కుమారి, రిసోర్స్ పర్సన్స్ పిల్లి గోవిందరాజు, కె.వి.కె. మహేశ్వరరావు, జి.వి.వి. సత్యనారాయణ, ఎం. సుదర్శన బాబు, సి.హెచ్. శ్రీనివాసరావు, లత తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక..** జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికయ్యారు. 1. జి. అమూల్య -- 9వ తరగతి, పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాకలపూడి. 2. వి. సూర్యకిరణ్ -- 9వ తరగతి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గొల్లప్రోలు. ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్ 24వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో కాకినాడ జిల్లా తరపున పాల్గొంటారని జిల్లా సైన్స్ అధికారి (ఇన్‌చార్జ్) కేసరి శ్రీనివాసరావు తెలిపారు.

## కోడూరులో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంల నిర్వహణ..



**కోడూరు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి 76వ పుట్టినరోజు సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా ఏర్పాటుచేసిన ఈ ఆశీర్వాద్ దీపం కార్యక్రమం కన్వీనర్ బండే ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం కోడూరు సెంటర్లోని అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద నిర్వహించారు. బిజెపి నాయకులు అభిమానులు కూటమి నాయకులు పాల్గొని మోడీ 25 సంవత్సరాలగా మోడీ చేసిన ప్రజా సేవలను గూర్చి కొనియాడారు .

## విలువైన వైద్య సేవలు ఉచితం

- క్లస్టర్ సెవెన్ ఇంచార్జ్ కవులూరి రాజ
- ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు



**విసన్నపేట,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నెల రోజులు పాటు గ్రామ గ్రామాన సేవా సంకల్ప అభియాన్ వైద్యశాల కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు కేంద్ర రాష్ట్ర ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లమండకే రాజా, సహకార సంఘం అధ్యక్షుడు కట్టా శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లంపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండల వైద్యాధికారి కె శ్రీనివాసరావు సారాధ్యంలో వైద్య పరీక్షలు జరిగాయి. ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

## నాడు అలా నేడు ఇలా ఇంకెంతకాలం వేసి ఉండేది



**విస్సన్నపేట,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రెల వేమిరెడ్డిపల్లి రహదారి సుదీర్ఘకాలంగా అస్తవ్యస్తంగా ఉన్న నాటి వైసిపి పరిపాలన నుండి నేటి వరకు రోడ్డు నిర్మాణం జరగలేదని పరిసర ప్రాంత వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కోటి రపైగా మంజూరు చేశామన్నారు సంబరాలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా కొంత భాగాన్ని తారు రోడ్డు రహదారి నిర్మాణం చేసేందుకు మరికొంత గ్రామంలో సిసి రోడ్లు పోస్తారని అంటున్నారే తప్ప కార్యచరణ లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు రాకపోకలు కష్టంగా ఉంటుందనుకుంటున్నారు

## సుప్రీమ్ స్ట్రైకర్స్ సీజన్--2 పోస్టర్ ఆవిష్కరణ




**విజయవాడ,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** డా. పవన్ కె. యాదవ్ సమర్పణలో నిర్వహిస్తున్న సుప్రీమ్ స్ట్రైకర్స్ సీజన్--2 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బరమా శ్రీనివాస్ , పిన్నింటి శ్రీనివాస్ మరియు టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొని క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని, ముఖ్యంగా ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించాలనే లక్ష్యంతో సుప్రీమ్ స్ట్రైకర్స్ సీజన్--2 టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న డాక్టర్ పవన్ యాదవ్ ని అభినందించారు.

## పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అవసరం.... సిడిపిఓ గ్లోరీ



**పెడన,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** పిల్లలతో పాటు బాలింతలు కూడా పోషక విలువలతో కూడిన ఆహార తీసుకోవడం వల్ల అనేక రుగ్మతలను నివారించవచ్చు అని సీడీపీఓ గ్లోరీ అన్నారు. తొమ్మిదవ జాతీయ పోషణ మాసో త్సవం సందర్భంగా శుక్రవారం నాడు బందరు ఐసిడిఎస్ ప్రాజెక్టుఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 7వ నెల నుంచి మూడు సంవత్సరాల వయసు వచ్చేవరకు పోషక విలువలతో కూడిన ఆహారం అవసరమన్నారు. డిప్యూటీ ఎండిఓ సూర్యకుమారి తాళ్లపాలెం పి హెచ్ సి డాక్టర్ గోపికృష్ణ చిన్నాపురం పిహెచ్ఎన్ మంగతాయారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## లక్ష్య పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన..!




**కోడూరు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** కోడూరు లోని లక్ష్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ విస్సంశెట్టి శివ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగ శిక్షకులు, రీసోర్స్ పర్సన్ పూతబోయిన వెంకట కృష్ణారావు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యం, పౌష్టికాహారం, నియమిత వ్యాయామం, యోగ ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వార్తా ప్రభ
హైదరాబాద్

# కీసరలో యువకుడి అదృశ్యం

**15 రోజులుగా యువకుడి ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపులు**




**కీసర, సెప్టెంబర్ 18(వార్తా ప్రభ):** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో గంధమాల అజయ్‌కుమార్ అనే యువకుడు (21) ఎస్సి మాదిగ అదృశ్యమై సుమారు 15 రోజులు గడుస్తున్నా అతని ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.కీసర గ్రామానికి చెందిన అజయ్‌కుమార్ సెప్టెంబర్ 3న కనిపించకుండా పోయినట్లు, మరుసటి రోజు సెప్టెంబర్ 4న కీసర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు తమ కుమారుడి ఆచూకీ లభించకపోవడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అజయ్‌కుమార్ ఆచూకీ కోసం ఫోన్ లొకేషన్, సీసీ కెమెరాల దృశ్యాలు, కాల్‌డేటా, బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. దర్యాప్తు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ జ్ఞానేందర్‌రెడ్డి తమ ఫిర్యాదుపై ఆశించిన స్థాయిలో స్పందించడం లేదని వారు ఆరోపించారు. ఈ ఆరోపణలపై పోలీసుల స్పందన తెలియాల్సి ఉంది.కాగా, అజయ్‌కుమార్ తల్లిదండ్రుల ద్వారా విషయం తెలుసుకున్న కీసర మండల సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అజయ్‌కుమార్ ఆచూకీ త్వరగా లభించేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, కుటుంబానికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా శుక్రవారం ఉదయం కమిషనర్ సుమతి మేడంను కలిసి అజయ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు కీసర మండల సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**మల్కాజిగిరి సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి అందులో భాగంగా శుక్రవారం హనుమాన్ పేట కాలనీలో శేషగిరిరావు ఆధ్వర్యంలో స్థానిక సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు ఏవి స్వామి, శంకర్రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# సుభాష్ నగర్‌లో ఘనంగా 'చాయ్ మెలోడీస్' ప్రారంభం

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిజేపీ జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి**
**నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన స్థానిక నాయకులు**



**సుభాష్ నగర్, సెప్టెంబర్ 18, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ డివిజన్ పైప్‌లైన్ రోడ్డులో లక్ష్మణ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'చాయ్ మెలోడీస్' కేంద్రాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ సింహా రెడ్డి మాట్లాడారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ నూతన వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలందిస్తూ చాయ్ మెలోడీస్ ప్రజల ఆదరణ పొందాలని, వ్యాపారంలో మరింత ఉన్నతి సాధించాలని నిర్వాహకుడు లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపార ప్రతినిధులు, నిర్వాహకుల బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎస్సైగా సన్యాసి నాయుడు బాధ్యతలు స్వీకరణ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా సన్యాసి నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. టాస్క్ ఫోర్స్ ఎస్సైగా పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రాజు సీసీఎస్ కు బదిలీ కానున్నారు. నూతన ఎస్సై సన్యాసి నాయుడు సీఐ సుబ్రహ్మణ్యంను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# డంపింగ్ యార్డు నుండి వెలువడే పొగలు, నీటి నురుగును వెంటనే నివారించండి

**-డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ డిమాండ్.**




**జవహర్ నగర్, సెప్టెంబర్ 18(వార్తా ప్రభ):** గత రెండు రోజులుగా కీసర సర్కిల్, జవహర్ నగర్ జిహెచ్‌ఎంసీ పరిధిలో గల కార్మికనగర్ వాసులు పట్టపగలే చీకట్లలను తలపించే పొగలుతో పాటు, మురికి నీటి నురుగులు పెద్దఎత్తున బుడగలుగా మారి, గాలిలో తేలుతూ ఇండ్లలోకి చేరి, పగలిపోవడంతో బరించలేని దుర్వాసలతో విలవిల లాడుతున్నారని డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ నేడొక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. బరించలేని దుర్గందాలతో కూడిన పొగలు, మురికి నీటి నురగులు వలన కళ్ళుకూడ దెబ్బతిని, కంటిచూపులు మందగించాయని అన్నారు. గతంలో కూడ పొమ్మనలేక పొగబెట్టిన చందంగా దుర్వానలను వెదజల్లే బురదతో కూడిన మురికి నీటి పైపులైనును అర్ధరాత్రి పూట ద్వంసం చేసి, కార్మికనగర్ వాసులపై వదిలారాని గుర్తుచేశారు. డంపింగ్ యార్డు విస్తరణకు మరింత భూమికోసం కార్మికనగర్ నుండి అక్కడి నివాస ప్రజానీకాన్ని బలవంతంగా వెళ్ళగొట్టెందుకు రాంకీ యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలు దుర్మార్గం, అమానుషం అని, ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను, రాంకి యాజమాన్యం చేపట్టే కక్ష పూరితమైన, చట్టవ్యతిరేకమైన చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైన రాంకీ తన పద్దతులు మార్చుకొని, కార్మికనగర్ వాసులు, పిల్లలు, వృద్దులు శ్వాసకోశ వ్యాదులకు గురికాకుండా తగిన ఆరోగ్య భద్రతలో బాగంగా మంచినీటి సౌకర్యాలు కల్పించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన తప్పదని ఈ సందర్భంగా షేక్ షావలి, ఉమామహేష్ శుక్రవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు

# బహదూర్‌పల్లిలో ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

- వారాహి బాయ్స్ హాస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని సాయిచరణ్ మృతి
- తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు



**దుండిగల్, సెప్టెంబర్ 18, (వార్తాప్రభ) :** బహదూర్‌పల్లి ప్రాంతంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో బీటెక్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. దుండిగల్ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న సాయిచరణ్ (20) బహదూర్‌పల్లిలోని వారాహి బాయ్స్ హాస్టల్‌లో గత మూడేళ్లుగా ఉంటున్నాడు. గురువారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో తోటి స్నేహితులు సినిమాకు వెళ్లగా సాయిచరణ్ ఒక్కడే గదిలో ఉండిపోయాడు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సినిమా చూసి తిరిగివచ్చిన స్నేహితులు తలుపు తట్టగా స్పందన రాలేదు. నిద్రపోతున్నాడేమోనని భావించిన వారు పక్కనే విశ్రమించారు. ఉదయం ఎనిమిది గంటల సమయంలో తిరిగి తలుపు ఎంత కొట్టినా తీయకపోవడంతో అనుమానం వచ్చి బలవంతంగా తెరిచి చూడగా, సాయిచరణ్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని నిర్జీవంగా వేలాడుతూ కనిపించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న దుండిగల్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# బాచుపల్లిలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

**చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో మరణం**
**ఆచూకీ కోసం బాచుపల్లి పోలీసుల గాలింపు**



**బాచుపల్లి, సెప్టెంబర్ 18, (వార్తాప్రభ) :** బాచుపల్లిలోని సిల్వర్ ఓక్స్ స్కూల్ గేట్ సమీపంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 14న ఉదయం పది గంటల ప్రాంతంలో సిల్వర్ ఓక్స్ స్కూల్ గేట్ వద్ద సుమారు 35 నుంచి 40 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే బాచుపల్లి పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అతనిని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సుమారు 5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగు, నల్లని జుట్టు కలిగి ఉన్న మృతుడు పసుపు రంగు స్లీవ్‌లెస్ బనియన్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఈ వివరాలతో కూడిన వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే లేదా బంధువులు ఉంటే వెంటనే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మార్చురీలో భద్రపరిచి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గణనాథులను దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్

**వొక్షిత్ ఎంక్లేవ్‌లో ఘనంగా పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే**
**ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడికి ప్రార్థన**



**గాజులరామారం, సెప్టెంబర్ 18, (వార్తాప్రభ) :** గాజులరామారం సర్కిల్ పరిధిలోని వొక్షిత్ ఎంక్లేవ్-1, 2 కాలనీలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొలువుదీరిన వినాయక మండపాలను కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు రెండు కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడారు. ఆ విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై నిరంతరం ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం. సాగర్‌లతో పాటు కాలనీ సభ్యులు గోపాల్ రెడ్డి, శివ, శ్రీకాంత్ రెడ్డి, సూరపు రాజు, కిరణ్, వేణు రాజు, కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**వివిధ మండపాల్లో పూజలు, అన్నదానంలో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి**
**ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18, (వార్తాప్రభ) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథులను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్థానిక నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయన మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ నగర్, భోళా శంకర్ నగర్, సి.పి.ఆర్ కాలనీ మరియు కుత్బుల్లాపూర్ పాత పోస్ట్ ఆఫీస్ లేన్‌లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో భరత్ సింహా రెడ్డి శాస్త్రోక్తంగా అర్చనలు చేశారు. అనంతరం పలు మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా భరత్ సింహా రెడ్డి మాట్లాడారు. ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నిండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూరారంలో రహదారి ఆక్రమణల తొలగింపు

**ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన మున్సిపల్ అధికారులు**
**అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని ఉప కమిషనర్ వెంకట్రాములు హెచ్చరిక**




**గాజులరామారం, సెప్టెంబర్ 18, (వార్తాప్రభ) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలోని సూరారంలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా రహదారి ఆక్రమణలను అధికారులు శుక్రవారం తొలగించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గాజులరామారం ఉప కమిషనర్ యు. వెంకట్రాములు మాట్లాడారు. సర్కిల్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను, రహదారులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారులను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే నిర్మాణాలను ఎప్పటికప్పుడు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియను అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) ఆర్. సుమిత్ర, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్) బి. సరిత సేన్ తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టే వారిపై నిరంతర నిఘా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రధాని మోడీ జయంతోత్సవ సందర్భంగా బిజెపి నేత జితేందర్ వెలిగించిన "ఆశీర్వాద జ్యోతులు"



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ):** బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్--2026లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ఆశీర్వాద జ్యోతులు వెలిగించారు.ఆల్విన్‌కాలనీ క్రాస్‌రోడ్డులోని శ్రీ వినాయక మండపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మోదీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో శతాయుష్షుగా వర్ధిల్లాలని, దేశ సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు మూల అనిల్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సజ్జ కోటేశ్వరరావు, శ్రీధర్‌రావు, సీనియర్ నాయకుడు పృథ్వీకాంత్‌గౌడ్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్‌తో పాటు నందు, కిరణ్, దయానంద్, గిరి, శ్రీనివాస్‌రాజు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఒకవైపుకు ఒరిగిన నాలుగు అంతస్తుల భవనం

**భయాందోళనలో స్థానికులు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ):** కొండాపూర్ అంజయ్యనగర్‌లో భవనం కూలిన ఘటన మరువకముందే గోపనపల్లిలో మరో భవనం ప్రమాదకరంగా ఒకవైపునకు ఒరిగింది. ఎన్టీఆర్ నగర్‌లో కేవలం 30--40 గజాల స్థలంలో నిర్మించిన నాలుగంతస్తుల భవనం ఒరిగిపోవడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.ఇరుకైన స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం వల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.భవనం మరింతగా ఒరిగితే పక్కనే ఉన్న ఇళ్లు, ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఘటనపై సీఎంసీ అధికారులు పరిశీలించి నిర్మాణ అనుమతులు, నిబంధనల అమలును తనిఖీ చేయనున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందుగానే ప్రమాదకర నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సంపాదకీయం

## సొంత ఇలాకాలో మెరవనున్న పవన్ !

: జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దాదాపు నెల రోజుల తరువాత తిరిగి అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఆయన ప్రకృతి వైద్యం కోసం గత నెలలో కేరళం వెళ్ళిన సంగతి తెలిసిందే. అక్కడ ఉండగానే రెండు తెలుగు రాష్ట్రాలలో అత్యంత ఘనంగా పవన్ పుట్టిన రోజు వేడుకలు కూడా జరిగిపోయాయి. ఇక పవన్ ఎక్కువ రోజుల పాటు కేరళంలోనే గడిపారు. ఆయన పూర్తి స్వస్థత చేకూరిన తరువాత కేరళంలోని ఆలయాలను కూడా దర్శించుకుని ఆధ్యాత్మిక సేవలో పాలుపంచుకున్నారు. ఇప్పుడు తిరిగి ఆయన అధికారిక పర్యటనలు చేపడుతున్నారు. ముందుగా తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో పవన్ రెండు రోజుల పర్యటనను పెట్టుకున్నారు. : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 21, 22 తేదీలలో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. పవన్ బహిరంగ సభలో మాట్లాడి దాదాపుగా యాభై రోజుల పై దాటింది. ఆగస్టు 1న ఆయన విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన విమానాశ్రయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ప్రసంగించారు. తిరిగి ఇపుడు పిఠాపురం బహిరంగ సభలో ఆయన పాల్గొంటున్నారు. చాలా కాలానికి పవన్ సభ కాబట్టి దానికి తగినట్లుగా పిఠాపురం ఆర్ఆర్బిహెచ్ గ్రౌండ్ లో అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. పిఠాపురం పర్యటనలో భాగంగా పవన్ పెద్ద కొండెవరం రథాల పేట అంబేద్కర్ కాలనీ అగ్రహారం గ్రామాలను సందర్శించనున్నారు. అలాగే పాడా కార్యాలయంలో జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు సంబంధిత కార్యక్రమాలలో పాల్గొంటారని తెలుస్తోంది. ఇక పోతే పవన్ కళ్యాణ్ చాలా కాలానికి జనంలోకి వస్తున్నారు. ఆయన ఆ మధ్య కాలమంతా ఆరోగ్యం సహకరించక ఎక్కడికీ వెళ్లలేకపోయారు. దాంతో పవన్ నేరుగా పిఠాపురమే రావడంతో ఆయనను చూసేందుకు ప్రజలు ఆసక్తిని కనబరుస్తున్నారు. అంతే కాదు జనసేన కార్యకర్తలు కూడా పవన్ కోసం ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఇక రాష్ట్రంలో చూస్తే పవన్ మాట ఊసూ లేని రాజకీయమే చాన్నాళ్ళుగా సాగుతోంది. ఇపుడు స్థానిక ఎన్నికల వేడి కూడా రాజుకున్న వేళ పిఠాపురం సభ నుంచి పవన్ ఏ విధమైన సందేశం ఇస్తారు అన్నది కూడా చూడాల్సి ఉంది. వరుస సమావేశాలు : మొత్తానికి పవన్ పర్యటన అయితే ఆసక్తిని కలిగిస్తోంది. పిఠాపురం పర్యటన తరువాత ఆయన అధికార కార్యక్రమాలలో మరింత బిజీ అవుతారు అని అంటున్నారు. అంతే కాదు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ నేతలతో కూడా వరుస సమావేశాలు ఉంటాయని చెబుతున్నారు. ఈ నెల నాలుగో వారంలో కూటమి సీట్ల సర్దుబాటు మీద చర్చలు కూడా జరిగే వీలుంది అని అంటున్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకట్రావుని పరామర్శించిన ప్రముఖులు





విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి) ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకట్రావుని నగర మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పోతిన వెంకట మహేష్ తోలేటి శ్రీకాంత్ జనసేన నాయకులు రాజగిరి సోమేశ్వరరావు పలువురు పరామర్శించారు. అబ్దుల్ కలాం ట్రస్టు ప్రారంభించి గత 12 సంవత్సరాల నుండి పేద విద్యార్థులకు యూనిఫామ్స్ నోట్ బుక్స్ అన్నదానము దుప్పట్ల తదితర సేవా కార్యక్రమాలు గుర్తు చేస్తూ రాయన భాగ్యలక్ష్మి వేముల త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. త్వరగా కోలుకొని మళ్ళీ జన ప్రపంచంలోకి వచ్చి తమ సేవలను కొనసాగించాలని అన్నారు. పోతిన మహేష్ మాట్లాడుతూ బీసీ నాయకులుగా వేముల వెంకట్రావు అబ్దుల్ కలాం సేవా సమితిని స్థాపించి ఎన్నో లెక్కలేనని కార్యక్రమాలు చేస్తూ ఎప్పుడూ ప్రజల వెంటే ఆయన అన్నారు. తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ వెంకట్రావు త్వరగా జనం మధ్యలోకి వచ్చి తమ సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ కొనసాగించాలని అన్నారు. ఆయన్ని పరామర్శించిన వారిలో రాజు గిరి సోమేశ్వరావు మజ్జి శ్రీనివాసరావు రాచకొండ శ్రీను పిల్ల రవి, తమ్మిన రఘు, చందు తదితరులు వున్నారు.

## వరసిద్ధి బాయ్స్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి) 49 వ డివిజన్, టైలర్ పేట, శ్రీ వరసిద్ధి బాయ్స్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో 28 సంవత్సరములుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.. స్థానిక ప్రజలు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గత 28 సంవత్సరములు శ్రీ వరసిద్ధి బాయ్స్ ఆధ్వర్యంలో గణేషుడు ఉత్సవాలను దిగ్విజయంగా జరపటం అభినందనీయమని నిర్వాహకులను ప్రత్తిపాటి శ్రీధర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విజయవాడ కార్యదర్శి పొట్టి శ్రీహరి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి శివకుమార్, సహకార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్, వరసిద్ధి బాయ్స్ కమిటీ ఆర్గనైజర్ యర్రం శెట్టి నాని మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# ఎస్ఐఆర్-2026పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 : (వార్త ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ మరియు సెంట్రల్ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇప్పటివరకు 94 శాతం హియరింగ్స్ పూర్తి కాగా, సుమారు 2,500 హియరింగ్స్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే, పరిశీలన అనంతరం సుమారు 7,500 ఓట్లను తొలగించినట్లు, 1,10,000 ఓట్లకు సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసినట్లు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అర్హత కలిగిన పౌరులు కొత్త ఓట్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవడం, మరణించిన ఓట్లను తొలగించేందుకు అభ్యర్థించడం, వేరే ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్ల చిరునామాలను మార్పులు చేయడం, ఓటరు వివరాల్లో అవసరమైన చేర్పులు, మార్పులు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులను (బీఎల్ఓలను) సంప్రదించి సంబంధించిన ఫామ్ను పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల షేక్ అన్సారీ (ఐ ఎన్ సీ ), డి.కాశినాథ్ (సీ పీ ఎమ్ ), ఎన్. వెంకట్ (బి జె పీ ), వినోద్ కుమార్ (బి ఎస్ పీ ), , ఎన్ సాంబశివరావు (టీ డి పీ ), జి సుందర్ పాల్ (వైసీపీ ), పి. పరమేశ్వర రావు (ఏ ఏ పీ ), బి. వంశీ కృష్ణ (జే ఎస్ పీ ) మరియు ఏఈఆర్వోలు కె. సంజయ్ రత్నకుమార్, రాంబాబు, దివ్య, లక్ష్మి, ప్రభుదాస్, దుష్యంత్, ఎలక్షన్ ఎస్డీటీ ఎస్. సురేష్ కుమార్ ఎలక్షన్ ఎస్ ఎస్.కె.న్యమత మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీలు వేలల్లో.. నోటిఫికేషన్ వందల్లోనా..

### పోలీస్ శాఖలో 11 వేల పోస్టులు భర్తీ చేయాలి - ఏఐవైఎఫ్




విజయవాడ, పశ్చిమ సెప్టెంబర్ 18:(వార్త ప్రభ ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుత నియామక ప్రక్రియలో కనీసం 11 వేల పోస్టులను చేర్చి నోటిఫికేషన్ విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది.విజయవాడ దాసరి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి సంతోష్ కుమార్, ఎం యుగంధర్ మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ శాఖలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ పరిమిత సంఖ్యలో పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతకు అవకాశం దక్కకుండా పోతుందని అన్నారు. పోలీస్ శాఖలో 20 వేలకుపైగా ఖాళీలు ఉన్నట్లు గతంలో అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఖాళీలకు అనుగుణంగా భారీ స్థాయిలో నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.పోలీస్ శాఖలో 11,639 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి కోరినప్పటికీ, ప్రభుత్వం తక్కువ సంఖ్యలో పోస్టులతో నియామక ప్రక్రియ చేపట్టడం సరికాదన్నారు. నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కనీసం 11 వేల పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.గత ఏడు సంవత్సరాలుగా పోలీస్ నియామకాలు సక్రమంగా జరగకపోవడంతో వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి కారణంగా ఉద్యోగ అవకాశాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. డిగ్రీలు, పీజీలు చదివిన యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే అన్ని శాఖల్లో ఖాళీలను గుర్తించి, నియామకాలకు స్పష్టమైన కాలపట్టిక ప్రకటించాలనిపోలీస్ శాఖలో 11 వేల పోస్టులు పెంచి నోటిఫికేషన్ విడుదల చేయాలి.పోలీస్ శాఖలో ఉన్న అన్ని ఖాళీలను దశలవారీగా భర్తీ చేయాలి.పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలి.ప్రతి సంవత్సరం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలి.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.నిరుద్యోగ సమస్యపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఏఐవైఎఫ్ నాయకులు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉద్యమాలు ప్రారంభమయ్యాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ ఉద్యోగాల పోస్టులను పెంచకపోతే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా గోవిందరాజులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి, కొన్న శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐవైఎఫ్ నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, జి సైని, సరోజిని, వెంకీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ మహిళా కళాశాలలో విద్యార్థినులతో "జెన్ జీ - ఇంటరాక్షన్"

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి) విజయవాడ(పశ్చిమ): యువత, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మరియు వారి కలల సాకారానికి తెలుగుదేశం-కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడ వన్ టౌన్ పరిధిలోని ప్రతిష్టాత్మక గాంధీజీ మహిళా కళాశాలలో విద్యార్థినులతో నిర్వహించిన "జెన్ జీ - ఇంటరాక్షన్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంధించిన పలు ఆసక్తికరమైన ప్రశ్నలకు, మెగా డీఎస్సీ మరియు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లపై వారికున్న సందేహాలకు బుద్ధా వెంకన్న ఎంతో ఓపికగా సమాధానాలిస్తూ భరోసా ఇచ్చారు. ఈ ఇంటరాక్షన్ లో భాగంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ... గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీలు మరియు ఉద్యోగాల అమ్మకాల స్కామ్‌ల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు నట్టేట మునిగారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కష్టపడి చదివిన ప్రతిభావంతులను పక్కనబెట్టి, బ్యాక్ డోర్ లో తమ అనుచరులకు ఉద్యోగాలు ఇచ్చుకుంటూ గ్రూప్స్ పరీక్షలతో సహా అన్ని నియామకాలను ఒక పెద్ద స్కామ్‌గా మార్చేశారని ఆరోపించారు. ఈ అక్రమాలపై కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యులందరికీ కఠిన శిక్షలు పడేలా చేస్తోందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ పాపాలను కడుగుతూ... ప్రస్తుతం గౌరవ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ఏపీపీఎస్సీ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తున్నారని బుద్ధా వెంకన్న కొనియాడారు. మళ్లీ లీకేజీలు, అవకతవకలు అనే మాట వినపడకుండా అత్యంత పారదర్శకమైన, ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన కొత్త నియామక వ్యవస్థను మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయగా, దానిని కోర్టు చిక్కులు లేకుండా, అభ్యర్థులకు ప్రిపరేషన్ కోసం తగిన సమయం ఇస్తూ ఎంతో బాధ్యతాయుతంగా విద్యాశాఖ ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. నవతరం విద్యార్థుల (జెన్- జీ ) ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని, కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా చదువు పూర్తి కాగానే ప్రతి ఒక్కరికీ ఐటీ మరియు ప్రైవేట్ రంగాల్లో లక్షలాది ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా నారా లోకేష్ అంతర్జాతీయ కంపెనీలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువస్తున్నారని కొనియాడారు. సమాజ మార్పులో మహిళా విద్యార్థుల పాత్ర కీలకమని, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఒక అన్నలా తాను విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మొబైల్ కోర్టులో జరిమానా




విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ నగరంలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం సర్కిల్-2 కార్యాలయంలో సంచార న్యాయస్థానం (మొబైల్ కోర్టు) నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, రహదారులపై చెత్తాచెదారం వేయడం, రోడ్లపై పశువులు మరియు పెంపుడు కుక్కలను విచ్చలవిడిగా వదిలేయడం, కాలువల్లో వ్యర్థాలు వేయడం ద్వారా మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించడం, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని గుర్తించారు. ఈ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 17 కేసులు నమోదు చేసి నిందితులను మొబైల్ కోర్టులో జడ్జి టి.ఎ.ఎస్.ఎస్.ఆర్.ఎ. రిషిక్ ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన జడ్జి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించగా, మొత్తం రూ. 5,480/- జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. రహదారులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, నిబంధనలను పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో కూడా మొబైల్ కోర్టుల ద్వారా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక మండపాన్ని సందర్శించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి) .. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామం మూడో వార్డు నందు వడ్డెర యువసేన ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతకు భక్తి భావానికి ప్రతీకైనా శ్రీ గణపతి ఉత్సవాలు వాడవాడలా జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. ముఖ్యంగా వడ్డెర యువసేన యువకులు చాలా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించడం వారికి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఊరేగింపు సందర్భంగా పలువురికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర యువసేన ఆర్గనైజర్లు ఎర్ల బాలు, తమ్మిశెట్టి సుబ్బలక్ష్మి,వేముల శివగోపి, బండి శివ, ఎర్ల నవీన్. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం చేతివృత్తుల విభాగం అధ్యక్షులు జవ్వాది సుధీర్, బీసీ నాయకులు ముందురి సత్యవతి, ఇందిరా జామి కేశవ చింతలూరి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం

### పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని బుద్ధా వెంకన్న కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవడం మా బాధ్యత. అందుకే ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాం. శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికక్కడ తిరగాల్సిన అవసరం లేకుండా, మా కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తాం. ప్రజలకు సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యం" అని బుద్ధా వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో చందన సురేష్ పత్తి నాగేశ్వరావు, ఖాదర్ , భవాని ప్రసాద్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 49 వ, డివిజన్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### వేలాది మందికి అన్న ప్రసాదం వితరణ



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 49వ డివిజన్, టైలర్ పేట సచివాలయం వద్దశ్రీ వరసిద్ధి బాయ్స్ ఆధ్వర్యంలో 28వ వినాయక చవితి మహోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెస్ట్ బీజేపీ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, లా ఁ ఆర్డర్ వెస్ట్ డివిజన్ ఏ సీ పీ దుర్గారావు, ట్రాఫిక్ వెస్ట్ డివిజన్ ఏ సీ పీ రామచంద్రరావు, ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి పవన్ కుమార్,విశ్వ హిందూ పరిషత్ విజయవాడ కార్యదర్శి పొట్టి శ్రీహరి, వీ హెచ్ పీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి శివకుమార్, సహకార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్ విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరసిద్ధి బాయ్స్ కమిటీ ఆర్గనైజర్ యర్రంశెట్టి నాని మరియు కమిటీ సభ్యులు అతిథులకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందచేయటం జరిగింది, అతిథులు భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించటం జరిగింది.

## పెద్దల మాటలు సద్ది మూటలు

వసుధైక కుటుంబం కావాలి!
బహు చిన్నది జీవితము
చేసుకోరాదు వ్యర్థము
నలుగురితో నవ్వుతూ
జీవించుటయే ఘనము
అందరితో ప్రేమగా
చిరునవ్వులు చిందగా
కలసి మెలసి ఉండాలి
జీవితాన హాయిగా
ఒకే కొమ్మ పూలలా
ఒకే గూటి పక్షుల్లా
ఉంటేనే గొప్పతనము
చూడంగా చక్కదనము
భేదాలే వీడాలి
సమ భావం రావాలి
వసుధైక కుటుంబమై



వసుధలోన బ్రతకాలి

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# రచనా నైపుణ్యాలే వృత్తి జీవితానికి బాటలు" -ప్రొఫెసర్ ఎన్. ఉష

**విజయవాడ పశ్చిమ సెప్టెంబరు 18:(వార్త ప్రభ ప్రతినిధి)** నేటి పోటీ ప్రపంచంలో వృత్తిపరమైన విజయానికి సమర్థవంతమైన రచనా నైపుణ్యాలు అత్యావశ్యకమని కృష్ణా విశ్వవిద్యాలయం (మచిలీపట్నం) రిజిస్ట్రార్, ఆంగ్ల విభాగం ఆచార్యులు డా. ఎన్. ఉష అభిప్రాయపడ్డారు. కె.బి.ఎన్. కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో గురువారం 'బ్రిడ్జింగ్ ద గ్యాప్: ప్రొఫెషనల్ రైటింగ్ స్కిల్స్ ఫర్ కెరీర్ రడీనెస్' అంశంపై గౌరవ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న ఉష మాట్లాడుతూ తొలి ప్రయత్నంలోనే పరిపూర్ణత ఆశించకుండా, నిరంతర అభ్యాస ప్రక్రియపై విశ్వాసం ఉంచాలని విద్యార్థులకు సూచించారు. సాంస్కృతిక నేపథ్యం, దృక్కోణాల ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఫ్రాన్సిస్ బేకన్ రచించిన సుప్రసిద్ధ వ్యాసం 'ఆఫ్ ట్రావెల్' ను ఉదాహరణగా పేర్కొన్నారు. విద్యావిషయక రచనలో వివరణాత్మక శైలికీ, వృత్తిపరమైన రచనలో అవసరమైన సంక్షిప్తతకూ మధ్య గల ప్రాథమిక వ్యత్యాసాలను స్పష్టంగా



విశదీకరించారు. రచన అంటే కాగితంపై సాగించే ఆలోచనా ప్రక్రియ అని, విద్యార్థుల్లో నైపుణ్య అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో వార్తాపత్రికల పఠనం, వ్యక్తిగత డైరీ రచన, సహాధ్యాయులతో ఈ-మెయిల్ వినియోగం వంటి ఆచరణాత్మక కార్యకలాపాలను నిర్వహింపజేయాలని సూచించారు.. మాతృభాషా ప్రభావాన్ని అధిగమించే వ్యూహాలను వివరిస్తూ, తెలుగు భాషకు సంబంధించిన బోధనాత్మక వీడియోను ప్రదర్శించారు. చురుకైన సంభాషణ నైపుణ్యం రాత నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా మెరుగుపరుస్తుందని ప్రయోగాత్మక ఉదాహరణలతో విశ్లేషణాత్మకంగా వివరించారు. రచనలో స్పష్టత, సవరణ, పునఃపరిశీలన ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, "పలికిన మాట క్షణికం, రాసిన మాట శాశ్వతం" అనే సూత్రంతో డా. ఉష తన ప్రసంగాన్ని ముగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ వృత్తి సన్నద్ధతను పెంపొందించుకునేందుకు రచనా నైపుణ్యాలను అత్యంత ఆవశ్యకమన్నారు. విద్యార్థులు తమ రచనా సామర్థ్యాలను నిరంతరం అభ్యసించడం ద్వారా భవిష్యత్ ఉద్యోగ, వృత్తి అవకాశాలకు మరింతగా సిద్ధం కావచ్చని సూచించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్స్ కమిటీ అధ్యక్షుడు టి.శేషయ్య, ట్రెజరర్ గోళ్ళ బాబా విజయ్ కుమార్ తదితరులు ఉషను సత్కరించారు. విభాగాధిపతి శాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పరిశోధనలో రాణించి పిహెచ్‌డీ సాధించిన ఆర్‌వీఆర్ ఎన్‌ఆర్‌ఐ ప్రొఫెసర్



**ఆగిరిపల్లి, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆగిరిపల్లి సమీపంలోని డా. ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న రెంటచింతల రఘునాథ శాస్త్రి పిహెచ్‌డీ డిగ్రీ సాధించారు.ఎన్ఐటీ మిజోరాం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఆచార్యులు ప్రొఫెసర్ సైబాల్ ఛటర్జీ పర్యవేక్షణలో "ఎవల్యూషన్ ఆఫ్ ఎకో ఫ్రెండ్లీ డైఎలక్ట్రిక్ ఫ్లూయిడ్స్ ఫర్ మాయిశ్చర్ రెసిస్టెంట్ ఇన్ హైబ్రిడ్ హైఓల్టేజ్ ఏసీ/డీసీ ట్రాన్స్‌మిషన్ ఎక్విప్‌మెంట్" అంశంపై పరిశోధన చేశారు. పరిశోధనా కాలంలో మూడు ఎస్‌సీఐ, స్కోపస్ పరిశోధనా పత్రాలను ప్రచురించారు.రఘునాథ శాస్త్రి పిహెచ్‌డీ సాధించిన సందర్భంగా డా. ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఆర్. వెంకట్రావు, వీసీ డా. కె.ఆర్.ఎస్. సాంబశివరావు, ప్రొ. వైస్ ఛాన్సలర్లు డా. జి. సాంబశివరావు, డా. సి. నాగభాస్కర్, సీఈఓ ఎం. తేజ్ సాయి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎన్. సాంబశివరావు, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ పత్రాలు అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే సుజనా ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు ఎల్ ఓ సీ పత్రాలను అందజేశారు...48 వ డివిజన్, అలీనగర్ కి చెందిన నమ్మి భువనేశ్వర్ కుమార్ (59) హృద్రోగం తో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 8.63 లక్షల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు. 55 వ డివిజన్ కు చెందిన షేక్ రిజ్వాన (31) తీవ్రమైన మోకాలు నొప్పితో బాధపడుతూ అత్యవసర శస్త్ర చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 5 లక్షల విలువైన ఎల్ ఓ సీ నుఅందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.మాజీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, కూటమి నేతలు హరీష్ వ్యాస్, బొల్లేపల్లి కోటేశ్వరరావు, భావిశెట్టి శ్రీనివాస్, చినబాబు తదితరులు పాల్గొన్నారు..

## వికసిత్ భారత్ కు యువత ఆలోచనలు కీలకంగా ఉండాలి.



**గుంటూరు, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆలోచన మేరకు వికసిత్ భారత్ 2047 లో భాగంగా "యువ నాయకుల సంభాషణ లేదా చర్చ" గోడ ప్రతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి చేతుల మీదుగా విడుదల చేయటం జరిగిందని గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జమ్ము వెంకట సుధీర్ కుమార్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువ నాయకుల ఆలోచనలను, ఆశయాలను, సరికొత్త మార్గాలను ప్రభుత్వంతో కలిసి పంచుకునే చర్చావేదిక విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ అని, మై భారత్ అఫీషియల్ పోర్టల్ ద్వారా క్విజ్ లో పాల్గొనవచ్చని, క్విజ్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిజిటల్ సర్టిఫికేట్ వస్తుందని చెప్పారు. నోడల్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులందరు ఈ క్విజ్ లో పాల్గొని దేశాభివృద్ధిలో తమ ఆలోచనలను పెట్టుబడిగా పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ నరేష్,విన్సీ, వైష్ణవి బాయి,మస్తాన్,వంశీ సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల వల్ల కలిగే వ్యాధులను నిర్మూలిద్దాం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం దావు బుచయ్య కాలనీ, మధురా నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దోమల నివారణపై సూచనలు అందించారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ శాస్త్రీయ పద్ధతుల్లో విస్తృత చర్యలు చేపడుతోందన్నారు. ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా నిరంతర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నామని చెప్పారు.సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసి దోమల లార్వా పెరగకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా నగరంలోని



వివిధ ప్రాంతాల్లో నిరంతరం ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ నిర్వహించడంతో పాటు, దోమల లార్వాను ఆహారంగా తీసుకునే గాంబూసియా చేపలను నీటి వనరుల్లో విడిచిపెట్టి జీవసంబంధిత పద్ధతులను కూడా అమలు చేస్తున్నామని వివరించారు.నగరపాలక సంస్థ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో వారానికి ఒకరోజు, ముఖ్యంగా ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి, ఇంటి లోపల, బయట, డాబాపై మరియు పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.వాడుకలో లేని బకెట్లు, మగ్గులు, తొట్లు, డ్రమ్ములు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు, నీటి నిల్వ ఉండే ఇతర పాత్రలను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా పరిశీలించి వాటిలోని నీటిని పూర్తిగా పారబోయాలని సూచించారు. కేవలం ఐదు నుంచి ఏడు రోజుల పాటు నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందువల్ల వారానికి ఒకసారి నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తూ, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా దోమల వ్యాప్తిని శాశ్వతంగా నియంత్రించవచ్చని వివరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ప్రజల అప్రమత్తత, నగరపాలక సంస్థ చర్యలు కలిసివస్తేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా నియంత్రించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ నిరీక్షణరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా విభాగం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జగన్ కు చంద్రబాబుతో పోలిక లేదు

**● చంద్రబాబు తెలుగు జాతి సంపద ● ఆయన ఓ కుటుంబానికో, కులానికో, రాజకీయ పార్టీకో సంబంధించిన వ్యక్తి కాదు ● ఎమ్మెల్సీ వర్ల రామయ్య**

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్త ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ కుటుంబానికో కులానికో లేదా ఓ రాజకీయ పార్టీ కో చెందిన వ్యక్తి కాదని అయన తెలుగు జాతి సంపదని ఎమ్మెల్సీ వర్ల రామయ్య అన్నారు. చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డికి అస్సలు పోలికే లేదని అయన ఖరా ఖండిగా తేల్చి చెప్పారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో తన భావాలు వ్యక్తం చేశారు.చంద్రబాబు 2019లో కూడా ముఖ్యమంత్రిగా కొనసాగిఉంటే రాష్ట్రం అభివృద్ధిలో గుజరాత్ తో పోటిపడేది.రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెంచాలని తపన పడే చంద్రబాబు ఎక్కడా, రాష్ట్ర ప్రజల ఆస్తులు కొల్లగొట్టే జగన్ ఎక్కడా? అంటూ ఎమ్మెల్యే జగన్ పై విరుచుకు పడ్డారు.ఏ2 విజయసాయి రెడ్డి జగన్ అవినీతిని తప్పు పడుతున్నట్లేతే తాను అప్రూవల్ గా మారి జగన్ అవినీతి అంత కోర్టుల్లో తెలియజేసి జగన్ కు శిక్ష పడేలా చేయాలన్నారు.ఈరోజు రాష్ట్రంలో కొత్తగా రంగు రంగుల రాజకీయ ప్రకటనలు వింటూ ఉన్నాం.జగన్ మోహన్ రెడ్డి అవినీతి ప్రారంభం నుండి తోడునీడగా ఉండి ఆయన చుట్టు ఓ పెద్ద అవినీతి సామ్రాజ్యం నిర్మించకోవడానికి రాజ గురువు ఏ2 విజయసాయి రెడ్డని స్పష్టంగా చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి అవినీతిని అడుగడుగున ప్రోత్సహించి అతనిపై సీబీఐ కేసు నమోదు నుండి, అరెస్ట్, 16 నెలలు చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదిలుగా తోడుగా ఉన్న వ్యక్తి ఏ2 విజయసాయి రెడ్డి నేర చరిత్ర పై రామయ్య నిప్పులు చేరిగారు.ఏ2 విజయసాయి రెడ్డి రాష్ట్రంలో 3వ ప్రత్యామ్నాయంగా కొత్త పార్టీ పెడతానంటూ, అవినీతి రహిత పరిపాలనందిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉంది. అవినీతికి ఆది గురువు అయిన విజయసాయి రెడ్డి యువతను అవినీతిరహితులుగా తయారు చేస్తాననడం విడ్డూరం - ఆయన తయారు చేసే యువత జగన్ రెడ్డిలాగే తయారు అవుతారని ఎద్దేవా చేశారు.మేము అధికారంలోకివస్తే ఓరిజినల్ రెడ్ల పాలన అందిస్తామంటే, జగన్ రెడ్డి



ఓరిజినల్ రెడ్డి కదా అంటూ వర్ల రామయ్య ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఏ2 నిజాయితీగా యువతను అవినీతి రహితంగా తయారు చేయాలంటే తనపై ఉన్న 43వేల కోట్ల అవినీతి ఆరోపణలపై సీబీఐ 12 ఛార్జ్‌షీట్లపై కోర్టులో విచారణ జరిపించుకొని నిర్ధోషిగా బయటకి వచ్చిన తర్వాత అవినీతి రహిత యువతను తయారు చేస్తానని చెప్పాలని రామయ్య జగన్ మోహన్ రెడ్డికి సలహా ఇచ్చారు.ఆ రెండు కుటుంబాలు ఒకటే అని చంద్రబాబుతో జగన్ కలవడం ఏ2 విజయసాయిరెడ్డి దురాలోచనకు నిదర్శనంఏ2 తన కొత్త పార్టీ అధికారంలోకి వస్తే రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్తున్నాడు.. మరీ జగన్ ఐదేళ్ల పాలనలో ఎందుకు చేయించలేదని ప్రశ్నించారు.రంగురంగుల వేషాలతో వింత వింత రాజకీయ ప్రకటనలతో ప్రజల ముందుకు వస్తున్న అవినీతి ఉద్దండుల మాటలు నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని వర్ల రామయ్య అన్నారు.

# నేటి నుంచి మంగినపూడి బీచ్‌కు నేరుగా ఆర్టీసీ బస్సులు

**సాగర తీర మహాగణపతి దర్శనానికి భక్తులకు మరింత సౌకర్యం.**

**ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రవాణా ఇబ్బందులు తొలగింపు.**

**మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలతో ఆర్టీసీ చర్యలు.**

**మచిలీపట్నం సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మంగినపూడి సాగర తీర మహాగణపతి దర్శనానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ అధికారులు శుభవార్త అందించారు. నేటి నుంచి ఇతర ప్రాంతాల నుంచి మచిలీపట్నం వచ్చే ఆర్టీసీ బస్సులను నేరుగా మంగినపూడి బీచ్ వరకు నడపనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన సాగర తీర మహాగణపతి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తుండటంతో రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇతర డిపోల నుంచి మచిలీపట్నం వైపు వచ్చే ఆర్టీసీ బస్సులను ఇకపై బస్టాండ్ వద్ద నిలిపివేయకుండా నేరుగా మంగినపూడి బీచ్ వరకు నడపనున్నారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు బస్టాండ్‌లో దిగి మరో



వాహనం కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా, తాము వచ్చిన ఆర్టీసీ బస్సులోనే నేరుగా సాగర తీరానికి చేరుకోవచ్చు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా సౌకర్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ప్రతి ఒక్కరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని మంగినపూడి సాగర తీర మహాగణపతిని దర్శించుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు.

# బెజవాడ శ్రీహర్షకు ఘన సన్మానం



**ఆగిరిపల్లి,సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గం, ఆగిరిపల్లి మండల పరిధిలో,తోటపల్లి గ్రామ పంచాయతీలో వినాయక చవితి సందర్భంగా తోటపల్లి గ్రామంలో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెజవాడ శ్రీహర్షను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. గణేష్ కమిటీ సభ్యులు శ్రీహర్షను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండలమ్మ భక్తులకు కష్ణంరాజు దంపతుల అన్నప్రసాద వితరణ...



**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుచున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా శుక్రవారం అన్నప్రసాద వితరణను నిర్వహించారు. దాతలు తాడినాడ వాస్తవ్యులు కలిదిండి కష్ణంరాజు, కనక దుర్గ దంపతుల ఆర్థికసాయంతో కొండలమ్మ భక్తులకు ఈ అన్నప్రసాద వితరణను నిర్వహించినట్లు దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ఈఓ ఆకుల కొండలరావు పేర్కొన్నారు. దాత కష్ణంరాజును శేష వస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ధర్మకర్త మన్నెం వీర నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మ బంధువు మెయిల్ క్రిష్ణారెడ్డి...




**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి ఆత్మ బంధువుగా నిలుస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్-- ప్రైవేట్ -- పీపుల్ -- పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడుకు చెందిన పండే సుబ్బరాజుకు రూ.45వేలతో జీవనోపాధిగా కూల్ డ్రింక్ షాపు, నెట్ సెంటర్ యూనిట్‌ను ఏపీఎంఏఎస్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, టీడీపీ గ్రామాధ్యక్షుడు పామర్తి సత్తిబాబు, మహిళా పోలీస్ రాజ్యలక్ష్మి, బంగారు మిత్ర పుల్లేటి సాయి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. మెయిల్ సంస్థ అందిస్తున్న జీవనోపాధి సహకారంతో అర్హులైన కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కలుగుతోందని కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు తెలిపారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

## హసనాపురం గణేశుడికి ఘనంగా వీడ్కోలు



**అనుమసముద్రంపేట సెప్టెంబర్ 18 (వార్తాప్రభ)** ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడికి శుక్రవారం రాత్రి యువకులు ఘనంగా వీడ్కోలు పలికి నిమజ్జనానికి తరలించారు. ఏఎస్ పేట మండలంలోని హసనాపురం గ్రామంలో రామాలయం సెంటర్ వద్ద శ్రీ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో గణేష్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడికి మొదటి రోజు పూజలు కుడుములు ఉండ్రాళ్లతో నైవేద్యాలు సమర్పించారు.రెండవ రోజు శ్రీ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం అనంతరం వైభవంగా ఉట్టి మహోత్సవం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఐదవ రోజు గణనాథుడి చేతిలోని లడ్డూను వేలం వేయగా రూ.77,000 లకు దక్కించుకున్నారు.అనంతరం మేళతాళాలతో వాడవాడలా గణేశుడిని ఊరేగించారు. యువకుల బై బై గణేశా కేరింతల మధ్య నిమజ్జనానికి తరలించారు.

## 4.70 లక్షల విలువైన 22 సెల్ ఫోన్లు స్వాధీనం

**సీఈఐఆర్ పోర్టల్ తో సాంకేతిక నిఘా**

**బాధితులకు అప్పగించిన ఇబ్రహీంపట్నం పోలీసులు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం పోలీసుల సాంకేతిక నైపుణ్యానికి మరోసారి గుర్తింపు లభించింది. వివిధ సందర్భాల్లో చోరీ అయిన సెల్ ఫోన్ల వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రూ.4.70 లక్షల విలువైన మొత్తం 22 సెల్ ఫోన్లను రికవరీ చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ వివరాలను పర్యవేక్షిస్తూ, వాటి వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి ఈ సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకోగలిగారు.వీటిని బాధితులకు ఇబ్రహీంపట్నం ఎ.సుబ్రహ్మణ్యం, సైబర్ క్రైం మహిళా ఎస్సై సత్యవతి, క్రైమ్ ఎస్సై శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. ఎవరైనా తమ విలువైన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే మొబైల్ ఐఎంఈఐ నెంబర్, తదితర వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో అప్ లోడ్ చేసి త్వరితగతిన రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు

# వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**- శాసనసభ్యులు గాంధి ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ):**మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు.వినాయక చవితిని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలు,అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పీఓపీ విగ్రహాల వల్ల చెరువులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున మట్టి విగ్రహాలనే పూజించాలని సూచించారు.చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.పండుగ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, మండపాల వద్ద భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకునేలా మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

**-బిజెపి నేత రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 18 (వార్తాప్రభ):**శ్రీరామ్‌నగర్ సి-బ్లాక్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.కాలనీలు, బస్తీల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందేలా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు,కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిమగల దేవుడు... ఆదిమూల మహా గణపతి.

**గబ్బిలాల పేట మహాగణపతికి.. ప్రత్యేక పూజలు అన్నదానం.**

**బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రామ్ నాయక్.**





**జవహర్ నగర్, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ):** లోకంలో మహిమాన్వితమైన మహిమగల దేవుడు ఆ ఆదిమూల మహా గణపతియే అని బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రామ్ నాయక్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని గబ్బిలాల పేటలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మల్లికార్జున స్వామి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా గణనాథునికి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షులు రామ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఏడాది గణనాథుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కోరికలు తీర్చే దేవుడు గణనాథుడే అన్నారు. ఆ మహా గణనాథుని వేడుకుంటే ఎన్ని కష్టాలైనా తీరుతాయని మహిమగల మహిమాన్వితమైన ఆదిమూల మహా గణపతిని పూజించడం శుభకరం ప్రీతికరం అన్నారు. ఈ కార్యక్రమంలో కె. నవీన్ ,గోదా సంపత్ కుమార్, చందు, బైరయ్య, సంపత్, హరీష్, బైరప్ప, ప్రవీణ్, శ్రీనివాస్, కోటేశ్వర్, అనిల్, సాయి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జేడీ సదారావును సత్కరించిన ఎంప్యానల్డ్ అసోసియేషన్ ప్రతినిధులు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి):**సమాచార ,పౌర సంబంధాల శాఖలో పలు బాధ్యతలు నిర్వహించి కొంతకాలం కిందట ఉత్తరాంధ్ర జిల్లాల అర్జేడీగా పదోన్నతి పొందిన సదారావును ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం గురువారం ఘనంగా సత్కరించారు. పలు జిల్లాల నుండి విశాఖపట్నం పర్యటనకు వచ్చిన అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా పరిషత్ జంక్షన్ లో గల సమాచార శాఖ కార్యాలయంలో ఆయనను దుస్సాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. గతంలో విజయవాడ, పశ్చిమగోదావరి, నెల్లూరు , విశాఖపట్నంతో పాటు మన జిల్లాలో సమాచార శాఖ అధికారిగా ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఆయనకు జర్నలిస్టుల శ్రేయోభిలాషిగా రాష్ట్రమంతా గుర్తింపు ఉందని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం ఎంప్యానల్డ్ దినపత్రికలతో పాటు ఇతర స్మాల్ పత్రికలకు తగిన చేయూతనిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు విశాఖ జిల్లాలో ప్రెస్ అక్రిడేషన్లు చాలావరకు మంజూరు చేస్తామని త్వరలో జరిగే డీఎంఏసి సమావేశంలో పెండింగ్ అక్రిడేషన్లన్నీ జారీ చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంబంధించిన అన్ని విషయాలపై తరగతిగతన స్పందిస్తున్నామని తెలిపారు. అసోసియేషన్ కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, , ఉపాధ్యక్షుడు వల్లూరు ప్రసాద్ కుమార్, కార్యదర్శి మల్లెల శ్రీనివాసరావు ,కార్యవర్గ సభ్యురాలు బి.విజయ కుమారి, కె నాగమణి, ప్రసాద్, షేక్ గౌస్ బాషా, యు .రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో దారుణం..

**● ఏడుగురు యువకుల అరాచకం ● గంజాయి, మద్యం మత్తులో గిరిజన ప్రభుత్వ ఉద్యోగిపై దాడి? ● డబ్బులు లాక్కుని.. చంపేస్తామంటూ బెదిరింపులు.. ● పుష్ప తరహాలో చీర కట్టి సెల్ ఫోన్ లో చిత్రీకరణ.. బాధితుడి ఆవేదన. ● ప్రాణభయంతో బాధితుడు అరుపులు, కేకలు..**




**మచిలీపట్నం సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో మంగళవారం రాత్రి చోటుచేసుకున్న ఓ దారుణ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గంజాయి, మద్యం మత్తులో ఉన్న ఏడుగురు యువకులు ఓ గిరిజన ప్రభుత్వ ఉద్యోగిని అడ్డగించి దాడికి పాల్పడ్డారని, డబ్బులు లాక్కొని, కత్తులతో బెదిరించారని బాధితుడు ఆరోపించాడు. అంతటితో ఆగకుండా పుష్ప సినిమాలోని సన్నివేశాన్ని పోలిన రీతిలో తనకు చీర కట్టి సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారని, బయటకు చెబితే చంపేస్తామని బెదిరించారని వాపోయాడు. మచిలీపట్నం లోని ఆదర్శనగర్ రైలు పట్టాల సమీపంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా భయాందోళనకు కారణమైంది.సేకరించిన వివరాలు ప్రకారం.. మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన మంగళవారం రాత్రి రైల్వే స్టేషన్ వైపు నుంచి ఆదర్శనగర్ వైపు ఫోన్ మాట్లాడుతూ వెళ్తున్నాడు. రైలు పట్టాల సమీపంలో ఏడుగురు యువకులు మద్యం, గంజాయి సేవిస్తున్న వారు తనను అడ్డగించి 'ఎవరు నువ్వు?' అంటూ ప్రశ్నించారని తెలిపాడు.తాను ప్రభుత్వ ఉద్యోగినని చెప్పినప్పటికీ యువకులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో ఒక్కసారిగా తనపై దాడికి దిగారని, విచక్షణారహితంగా కొట్టడంతో గాయాలయ్యాయని కన్నీటి పర్యంతమయ్యాడు. తన వద్ద ఉన్న డబ్బులు తీసుకోవడంతో పాటు సెల్‌ఫోన్ లాక్కునేందుకు కూడా ప్రయత్నించారని తెలిపాడు.ఆ తర్వాత యువకులు మరింత దారుణంగా ప్రవర్తించారని బాధితుడు ఆరోపించాడు. పుష్ప సినిమాలోని ఓ సన్నివేశాన్ని పోలిన రీతిలో తనకు చీర కట్టి సెల్‌ఫోన్‌లో వీడియో తీసినట్లు తెలిపాడు. తాము చెప్పినట్లు చేయకపోతే చంపేస్తామని బెదిరించారని, ప్రాణభయంతో వారి మాటలు వినాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు.యువకుల వేధింపులు శ్రుతిమించడంతో ప్రాణభయంతో పెద్దగా కేకలు వేయడంతో సమీపంలోని ఓ ఇంట్లో ఉన్న వికాస్ అనే వ్యక్తికి అరుపులు వినిపించినట్లు బాధితుడు తెలిపాడు. దీంతో వికాస్ వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని యువకులను ప్రశ్నించడంతో పాటు వారి చెర నుంచి తనను బయటకు తీసుకువచ్చినట్లు చెప్పాడు. యువకులు ఉద్యోగిపైనే నెపం నెట్టేందుకు ప్రయత్నించారని బాధితుడు ఆరోపించాడు. చీర కట్టుకున్నాడంటూ అసభ్యకరంగా వ్యాఖ్యలు చేశారని తెలిపాడు. దాడితో తీవ్రంగా గాయపడటంతో పాటు జరిగిన అవమానంతో మానసికంగా కుంగిపోయిన తాను అక్కడి నుంచి ఇంటికి వెళ్లినట్లు వివరించాడు.జరిగిన విషయాన్ని బయటకు చెబితే పరువు పోతుందనే భయంతో తొలుత ఈ ఘటనను గోప్యంగా ఉంచినట్లు బాధితుడు తెలిపాడు. అయితే తనకు జరిగిన దాడి, అవమానం మరొకరికి జరగకూడదనే ఉద్దేశంతో చివరకు విషయం వెల్లడించినట్లు పేర్కొన్నాడు. జరిగిన ఘటనను తలచుకుంటూ బాధితుడు తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆదర్శనగర్ రైలు పట్టాల సమీపంలో ప్రతిరోజూ సాయంత్రం నుంచి రాత్రి వరకు కొందరు యువకులు మద్యం, గంజాయి సేవిస్తూ హల్‌చల్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అటుగా వెళ్లే వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. తాజాగా గిరిజన ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసి డబ్బులు లాక్కోవడంతో పాటు కత్తులతో బెదిరించారని బాధితుడు చెప్పిన విషయాలు ఈ ప్రాంతంలో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి.

ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలి

**● సంకాబత్తుల వెంకట్,చైర్మన్ ● హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ. ● 30 సార్లు రక్తదానం చేసి 30 కుటుంబాల కళ్లల్లో ఆనందాన్ని చూశా ● డిగ్రీ చదువుకున్న రోజుల్లో రక్తదానం చేసి గవర్నర్ రంగరాజన్ చే ప్రశంస పత్రం తీసుకున్నా..**





**గన్నవరం, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా సామాజిక బాధ్యతతో రక్తదానం చేయాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. రక్తదానం అనేది మానవత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని కోరారు.కృష్ణాజిల్లా గన్నవరం మండలం అల్లాపురం గ్రామానికి చెందిన డీ. నాగేశ్వరరావు గారు చిన్న అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయనకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో శుక్రవారం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ 30వ సారి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో మొట్టమొదటిసారిగా రక్తదానం చేసినట్లు తెలిపారు. విద్యార్థి దశలో అప్పటి గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నట్లు గుర్తుచేశారు.రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని, ఇప్పటివరకు 30 సార్లు రక్తదానం చేసి 30 కుటుంబాల కళ్లల్లో ఆనందాన్ని చూసినట్లు వెంకట్ తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదాతలు అండగా నిలవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేయాలని, సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని వెంకట్ కోరారు.అలాగే ఎంతో సామాజిక స్ఫూర్తితో గన్నవరం మండలం దావాజిగూడెం లో స్పందన మానసిక వికాస కేంద్రం లో నిరంతరము ఉచిత సేవలు అందిస్తూ ఎంతోమంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని వెంకట్ అన్నారు.30 సారి రక్తం చేసిన వెంకట్ కి పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కాలేజి బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ ఇందిరా బృందం ప్రశంస పత్రం అందజేశారు

# వరుస దొంగతనాల కేసులో ముగ్గురు అరెస్ట్




**బంగారు, వెండి ఆభరణాలు.. బైక్, సెల్‌ఫోన్లు స్వాధీనం**

**మచిలీపట్నం సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా పలు దొంగతనాలకు సంబంధించిన కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో ముగ్గురు వయోజన నిందితులను అరెస్ట్ చేయగా, 17 ఏళ్ల బాలుడిని చట్ట ప్రకారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్లు తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 1న హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన ఇంటి దొంగతనం, ఆగస్టు 18న చిలకలపూడి కొత్తపేటలో జరిగిన మరో దొంగతనం కేసుల దర్యాప్తులో పోలీసులకు కీలక సమాచారం లభించింది. ఈ క్రమంలో సెప్టెంబర్ 17న మచవరం మెట్టు, రెడ్ పీచ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో వారు పలు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. దీంతో గంట తరుణ్ కుమార్ (24), గొరిపర్తి సాయి కుమార్ అలియాస్ సాయి (26), విన్నకోట దినేష్ కుమార్ (22)లను అరెస్ట్ చేశారు. మరో 17 ఏళ్ల బాలుడిని చట్ట ప్రకారం అదుపులోకి తీసుకున్నారు.నిందితుల నుంచి రెండు వెండి కుందులు, రెండు వెండి ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం బరువు 54.176 గ్రాములుగా పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి 3.77 గ్రాముల బరువున్న బంగారు ఉంగరం, రెండు వెండి ఉంగరాలు, ఒక వెండి గొలుసు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం బరువు 43.824 గ్రాములుగా పేర్కొన్నారు. వీటితో పాటు బంగారు రంగు చేతి గడియారం, బజాజ్ ప్లాటినా ద్విచక్ర వాహనం (ఏపీ40ఆర్–5420), మూడు సెల్‌ఫోన్లు, ఒక మోటార్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకు గుడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన దొంగతనాల వివరాలు కూడా వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సంబంధిత పోలీస్ స్టేషన్లతో సమన్వయం చేసుకుని ఆయా కేసుల్లో నిందితుల ప్రమేయంపై తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కోరికలు తీర్చే శక్తి స్వరూపుడు... కన్నెమూల గణపతి

**ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో మహా అన్నదానం.**

**సర్వం గణపతి మయం... లంబోదర ప్రియం.**






**జవహర్ నగర్/ దమ్మాయిగూడ సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ):** కోరికలు తీర్చే శక్తి స్వరూపుడు ఆ కన్నెమూల మహాగణపతియే అని ఆదిత్య హాస్పిటల్ ఎండి డాక్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దమ్మాగూడ ఆదిత్య హాస్పిటల్ వారి సౌజన్యంతో శుక్రవారం మహా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య హాస్పిటల్ ఎండి డాక్టర్ ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ లోకంలో మహిమాన్వితమైన మహిమ గల దేవుడు ఆ ఆదిమూల మహా గణపతియేనని, ప్రతి ఏడాది గణనాధుని ఉత్సవాలలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కోరికలు తీర్చే కొంగు బంగారం లాంటి దేవుడు ఆ గననాధుడే అని అన్నారు. కన్నెమూల మహాగణపతిని వేడుకుంటే ఎన్ని కష్టాలైనా తీరుతాయని మహిమగల మహిమాన్వితమైన ఆదిమూల మహాగణపతిని పూజించడం శుభకరం ప్రీతికరమన్నారు. అనంతరం హాస్పిటల్ సిబ్బంది సహకారంతో పెద్ద ఎత్తున హాస్పిటల్ పరిసర ప్రాంతంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, కార్తీక్, హాస్పిటల్స్ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.

## పవిత్ర సంగమం వద్ద ఆశీర్వాద్ కా దియా



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద ఓటమి నాయకుల ఆధ్వర్యంలో ఆశీర్వాద్ కా దియా కార్యక్రమాన్ని నిర్వహించారు.దీపాలు వెలిగించి ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఆశీర్వాద్ కా దియా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు తీసుకువెళ్లారని తెలిపారు. ప్రపంచ వేదికపై అగ్రస్థానంలో దేశాన్ని నిలబెట్టారన్నారు. ఆయన సారథ్యంలో మరిన్ని విప్లమాత్మక విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అక్కల రామ్మోహన్రావు(గాంధీ), మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇందిరా ప్రియదర్శిని, టిడిపి మైలవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు తమ్మినైనా మాధురి, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, జనసేన పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గణేశుడికి పూజలు చేసిన కూటమి నాయకులు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి బొమ్మల కాలనీ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 5వ రోజు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, జనసేన అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), చెరుకుమల్లి సురేష్, మండప నిర్వహకులు దాము సుధాకర రావు, భవాని దంపతులు అతిధులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల గందరగోళం

**రిజర్వేషన్ల ఖరారులో 'చక్రం తిప్పిన' అధికారులు**

**ఓసీ, ఎస్సీ వర్గాలకు తీవ్ర అన్యాయం...???**

**అనుకూల వారికి పక్షపాతం గా వ్యవహరించారని విమర్శలు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన వార్డుల పునర్విభజన, ఓటర్ల జాబితాలో తప్పులు, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ వివాదాస్పదంగా మారింది. అధికారులు తమకు నచ్చినట్లు వ్యవహరించడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. వార్డుల పునర్విభజనపై చాలా మంది నేతల నుంచి విముఖత వ్యక్తమవుతోంది. గతంలో ఉన్న ఒక్క వార్డు ఇప్పుడు రెండుగా మారాయి. కొంత మంది నేతలు తమకు అనుకూలంగా సునాయస గెలుపు కోసం ఈ విధంగా చేయించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తీసుకున్న ఏకపక్ష నిర్ణయాల వల్ల ఓసీ, ఎస్సీ సామాజికవర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నిబంధనలను అతిక్రమించి..**రిజర్వేషన్ల ఎంపిక కోసం ఓటర్ల సామాజికవర్గాల లెక్కింపు ప్రక్రియలో అధికారులు తీవ్ర అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం ఓపెన్ కేటగిరి (ఓసీ) పరిధిలోకి వచ్చే పలువురిని వెనుకబడిన తరగతుల (బీసీ) జాబితాలోకి మార్చడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఓ కౌన్సిలర్ తనకు అనుకూలంగా ఓసీలను బీసీలుగా మార్చేందుకు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. దీనివల్ల అసలైన బీసీ అభ్యర్థులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడగా ఓసీలకు దక్కాల్సిన జనరల్ స్థానాల్లో మొండి చేయి మిగిలే అవకాశం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ సామాజిక వర్గానికి దక్కాల్సిన రోస్టర్ పాయింట్లను, రిజర్వేషన్ స్థానాలను తారుమారు చేయడం ద్వారా అధికారులు ఆ వర్గానికి వెన్నుపోటు ఆ వర్గానికి వెన్నుపోటు పొడుస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో ఉన్నతాధికారుల, బి ఎల్ వల పాత్ర పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అధికార పార్టీ నేతలకు అనుకూలంగా రిజర్వేషన్ల చక్రం తిప్పేందుకు పక్షపాతంగా వ్యవహరించారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**ఆశావాహుల్లో ఆందోళన** వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియపై గందరగోళం నేపథ్యంలో పోటీలో నిలవనున్న ఆశావాహులు ఆందోళన చెందుతున్నారు. తమకు బలమున్న చోట రిజర్వేషన్ రాకపోయినా, రిజర్వేషన్ వచ్చిన చోట సామాజిక వర్గం బలం లేకపోయినా గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంటున్నారు. తమకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లేందుకైనా సిద్ధమని తెలిపారు.



# పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ చారిత్రాత్మకం

- అడిషనల్ క్వాంటం తో నాలుగు లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి
- 2022లో రద్దు చేసిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరణపై హర్షం
- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పెన్షనర్లు
- రాష్ట్ర ఎన్జీజీ నేతలు ఎ .విద్యాసాగర్,డి .వి రమణను ఘన సన్మానించిన పెన్షనర్లు






**గుంటూరు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం పెన్షనర్లు కు తీవ్ర నష్టం చేస్తూ 2022 లో నిలిపివేయబడిన అడిషనల్ క్వాంటం పెన్షన్‌ను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పెన్షనర్ల జీవితాలలో వెలుగులు నింపిందని దీనివల్ల రాష్ట్రంలోని సుమారు నాలుగు లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుందని ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ జేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ తెలిపారు. గుంటూరులో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఎపి యెన్జిజీఓ రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిలిపివేసిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ కోసం నాలుగు సంవత్సరాలుగా పెన్షనర్లు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎపి జేఏసి పెన్షనర్ల పక్షాన అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావటం జరిగిందన్నారు దరిమిలా సెప్టెంబర్ 5, 2026న ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం, 70 సంవత్సరాలు పూర్తి చేసిన పెన్షనర్లకు 10 శాతం, 75 సంవత్సరాలు పూర్తి చేసిన వారికి 15 శాతం అడిషనల్ క్వాంటంను 2027 జనవరి 1 నుంచి చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం ఆనందదాయక మన్నారు. ముఖ్యమంత్రి సమావేశంలో ప్రకటించిన నిర్ణయాలకు వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకురావడం, వాటి అమలును పర్యవేక్షించడం తమ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఇంకా పరిష్కారం కావాల్సిన అంశాలపై కూడా ఏపీ ఎన్జీవో సంఘం, ఏపీ జేఏసీ పూర్తి స్థాయిలో కృషి చేస్తాయని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. హెల్త్ కార్డు వ్యవస్థకు సంబంధించి ప్రధాన నిధుల సమస్యను ముఖ్యమంత్రి సమావేశం పరిష్కరించిందని ఆయన తెలిపారు. ఉద్యోగుల భాగస్వామ్య నిధులు మరియు ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను ప్రతి నెలా ఒకటో తేదీన నేరుగా హెల్త్ ట్రస్ట్‌కు జమ చేసే విధంగా నిర్ణయం తీసుకోవడం వల్ల హెల్త్ కార్డు అమలులో ఉన్న ప్రధాన సమస్య తొలగిపోతుందని చెప్పారు. అయితే, ఆసుపత్రి ప్యాకేజీ రేట్ల సవరణ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితి పెంపు వంటి అంశాలపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల సమర్పణలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, స్థానిక ట్రెజరీ కార్యాలయాల ద్వారా బిల్లులు సమర్పించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందని, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరగా విడుదల చేయాలని కోరారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అడిషనల్ క్వాంటం కోసం పెన్షనర్లు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దానిని పునరుద్ధరించడం హర్షణీయమన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీనిని పెన్షనర్లకు ఇచ్చారని, గత ప్రభుత్వం దానిని తొలగించగా, మళ్లీ ఇప్పుడు ఈ ప్రభుత్వం పునరుద్ధరించడం పెన్షనర్లను ఆనందంలో నింపింది అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. పీఆర్సీ కమిటీ నియామకం, రెండు డీఏల చెల్లింపు, హెల్త్ ట్రస్ట్‌కు ప్రతి నెలా నిధుల విడుదల వంటి నిర్ణయాలు పెన్షనర్లలో నూతన ఆశలు నింపాయని పేర్కొన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో జేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతున్నారని, గత 25 సంవత్సరాలుగా పెన్షనర్ల పక్షాన ఆయన చేసిన కృషి మరువలేనిదని వెంకటేశ్వర్లు అన్నారు. అడిషనల్ క్వాంటం పునరుద్ధరణలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ మాట్లాడుతూ, గుంటూరులో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు సమావేశానికి హాజరై నాయకత్వానికి ఘన స్వాగతం పలకడం ఆనందదాయకమన్నారు. పెన్షనర్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఏపీ ఎన్జీవో సంఘం, ఏపీ జేఏసీకి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం లోని నుంచి విచ్చేసిన రాష్ట్ర ఎన్జీవో నేతలను పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని యెన్ జీ ఓ నేతలకు ఘన స్వాగతం పలికారు. సమావేశం అనంతరం జేఏసీ మరియు ఎన్జీవో సంఘ రాష్ట్ర నేతలను వివిధ జిల్లా నుంచి చేసిన పెన్షనర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్,ఎన్జి జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, గుంటూరు జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు కార్యదర్శి శ్యామ్, ప్రకాశం జిల్లా ఎన్.జి.జి.ఓ.సంఘ కార్యదర్శి కృష్ణారెడ్డి, అబ్దుల్ కరీం, పెద్దన్న గౌడ్, జి నారాయణరావు కె.దాలినాయుడు పెద్ద ఎత్తున పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ ఎఫెక్ట్...!

## స్పందించిన పంచాయితీ అధికారులు

- కదిలిన పంచాయతీ పరిశుధ్య కార్మిక యంత్రాంగం
- వెలగలేరు ఎస్సీ కాలనీలో డ్రైనేజీల్లో పూడికతీత







**జి.కొండూరు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** ఈ నెల 18వ తేదీ శుక్రవారం వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురించిన కథనానికి జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామ పంచాయితీ అధికారులు స్పందించారు.ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి సత్య బాబు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు.వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురించిన "జి.కొండూరు మండలంలో కుంటుపడిన గ్రామ సుపరిపాలన" కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మారం చేశారు.పంచాయతీ పరిశుధ్య కార్మిక యంత్రాంగం గ్రామంలో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్నారు.రోడ్లపై చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నారు.

# మహా గణనాధునికి ఘనంగా పూజలు, అన్నప్రసాద కార్యక్రమం

-కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్



**హైదరాబాద్,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి, నెహ్రూ నగర్ భవానీ యూత్ ఆధ్వర్యంలో మహా గణనాధునికి ఘనంగా పూజలు, అన్నప్రసాద కార్యక్రమం కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్, ఈశ్వరయ్య ముదిరాజ్, సాయి కుమార్, మధు యాదవ్, నవీన్ యాదవ్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, కే నరసింహ యాదవ్, సందీప్ యాదవ్, నవీన్ యాదవ్, బాలరాజ్ యాదవ్, నగేష్, మహేష్, సాయికిరణ్, మరియు కాలనీ పెద్దలు మహిళా సోదరిమణులు యువజన నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని మహా గణనాథునికి ఘనంగా పూజలు చేసి అన్న ప్రసాదం అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ భవాని యూత్ యువజన నాయకులు ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతోటి ఘనంగా నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఐకమత్యంతో ఆనందంగా సుఖశాంతులతో జీవించాలని మహా గణనాథుని వేడుకున్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ...



**ఏలూరు జిల్లా నూజివీడు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు లో ఆరోగ్యమే మహా భాగ్యం, ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ఆరోగ్య సంరక్షణే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. నూజివీడు టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థ సారథి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.చాట్రాయి మండలం, చనుబండ గ్రామానికి చెందిన మల్లెం వల్లిశేషు, శెట్టి అర్షిత్ కుమార్, శెట్టి అరవింద్ కుమార్, చేనుబోయిన సత్యనారాయణ, చీదిరాల సంపత్ కుమార్ లకు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు రావడం జరిగింది.ఈ సందర్భంగా మోరంపూడి శ్రీనివాస రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్టీఆర్ వైద్య సేవ, సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు, ఎల్ ఓ సీ లు ఇతోధికంగా ఇచ్చి ఆదుకుంటోందని పేర్కొన్నారు.నూజివీడు నియోజక వర్గం లో మంత్రి పార్థ సారథి కృషితో వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికీ సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కు, ముందు వైద్య ఖర్చులు పెట్టుకోలేని పేదలకు ఎల్ ఓ సీ లు అవసరమైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నారని మోరంపూడి కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీదిరాల మారేశ్వర రావు, మల్లెం శేషగిరి రావు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

- ప్రజలు వాకింగ్ ట్రాక్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- దేవుని చెరువు కట్టపై ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు





**మైలవరం,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం అని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరం పట్టణంలోని సూరిబాబునగర్‌లో దేవుని చెరువు కట్టపై రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ ను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఉద్దేశంతో దేవుని చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ప్రజలు తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని వ్యాయా మానికి కేటాయించాలని సూచించారు. ముఖ్యం గా ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. మైలవరం పట్టణ ప్రజలు ఈ వాకింగ్ ట్రాక్‌ను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

# బుడమేరు వాగుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

-రూ.75 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణానికి శ్రీకారం

**మైలవరం,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని నారాయణ నగర్ ప్రాంతంలో బుడమేరు వాగుపై రైతుల చిరకాల సమస్యకు పరిష్కారం లభించనుంది. దశాబ్దాలుగా వర్షాకాలంలో బుడమేరు వాగును దాటి అవతలి వైపున ఉన్న తమ పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో డి.ఎం.ఎఫ్ నిధులు రూ.75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న లోలెవెల్ వంతెనకు మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం శంకుస్థాపన చేశారు. నారాయణనగర్ ప్రాంతం నుంచి ప్రవహించే బుడమేరు వాగు కారణంగా ప్రతి ఏటా వర్షాకాలంలో రైతుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. వాగులో వరద ప్రవాహం పెరిగిన సమయంలో అవతలి వైపున ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లడం, పంటలను తరలించడం రైతులకు పెద్ద సవాలుగా మారేది. గతంలో వరదలను నియంత్రించేందుకు నిర్మించిన చెక్‌డ్యాం సైతం దెబ్బతినడంతో సమస్య మరింత తీవ్రమైంది.ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు చాలాకాలంగా విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.రైతుల ఇబ్బందుల ను గుర్తించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వంతెన నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపారు. రూ.75 లక్షల నిధులతో లోలెవెల్ వంతెన నిర్మాణానికి అనుమతులు తీసుకువచ్చారు. ప్రస్తుతం వాగులో నీటి



ప్రవాహం లేని పరిస్థితి ఉండటంతో పనులను వేగంగా ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులు, సంబంధిత సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు.రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొం టున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించా లనే ఉద్దేశంతో వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు క్రీడాకారునికి ఆర్థిక చేయూత

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చొరవతో సీఎంవోకు లేఖ
- సంకు కృపారావుకు పి4 ద్వారా రూ.1 లక్ష అందజేసిన సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి



**జి.కొండూరు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రత్యేక చొరవతో జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన యువ పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు సంకు కృపారావు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్బలంతో పి4 పథకం ద్వారా రూ.1 లక్ష ఆర్థికసాయం మంజూరైంది.కెనడాలో జరగ నున్న కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ లో పాల్గొనేందుకు సంకు కృపారావుకు ఆర్థిక సహాయం అవసరమని గుర్తించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా ముఖ్య మంత్రి కార్యాలయానికి లేఖ రాసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థికసాయం అందించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎంవో ద్వారా చర్యలు చేపట్టగా, సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి రూ.1 లక్ష ఆర్థికసాయం మంజూరైంది. సిఎంవో ఆదేశాలకు లోబడి జిల్లా కలెక్టర్ జి.లక్ష్మిశ, ఐఏఎస్ ఈ ఆర్థిక సహాయాన్ని క్రీడాకారుడు సంకు కృపారావు కుటుంబ సభ్యులకు అందజేశారు.కృపారావు తన ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి కెనడాలో జరిగే కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఎమ్మెల్యే వసంత ఆకాంక్షించారు. అంతర్జాతీయ వేదికపై అద్భుత ప్రదర్శన చేసి పతకం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ఎన్టీఆర్ జిల్లాకు, మైలవరం నియోజకవర్గానికి, వెంకటాపురం గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే సంకు కృపారావు ను అభిలషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రత్యేక చొరవతో తన అంతర్జాతీయ క్రీడా ప్రయాణానికి ఆర్థిక సహాయం లభించడం పట్ల కృపారావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

పాఠశాల ఎకో క్లబ్‌ల వర్కుషాపులో సృజనాత్మక శిక్షణ




**కాకినాడ,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో కాకినాడ డివిజన్ పరిధిలోని పాఠశాల ఎకో క్లబ్‌లకు పర్యావరణ విద్యా కార్యక్రమంపై వర్క్‌షాప్‌ను పి.ఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కాకినాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త సి.హెచ్.కిరణ్ కుమారి పాల్గొని పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం, విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్ పిల్లి గోవిందరాజులు "వ్యర్థాల నుంచి ఉపయోగకరమైన వస్తువుల తయారీ" అనే అంశంపై ప్రాయోగిక శిక్షణ అందించారు. క్లస్టర్ కో–ఆర్డినేటర్ కె.పి.ఎమ్.ఎల్ లత "ఆరోగ్యకరమైన ఆహారం తయారు చేయడం"పై వివరించారు. కె.వి.కె మహేశ్వరరావు విత్తనాలతో గ్రీటింగ్ కార్డుల తయారీ"పై ప్రదర్శనతో కూడిన శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, కేసరి శ్రీనివాసరావు, జి.వి.వి. సత్యనారాయణ పాల్గొన్నారు

# పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యం..



**కోడూరు,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యమని, సిడిపిఓ ఎమ్ డి.షహనాజ్ ,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కే ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఉల్లిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషక ఆహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం అవసరమని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చున్నారు. ఏ ఎన్ ఎం లు ,అంగన్వాడీలు ఆశా వర్కర్లు,పాల్గొన్నారు.

# పూరగుట్టలో అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**మైలవరం,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** మైలవరం శివారు పూరగుట్టలో డి.ఎం.ఎఫ్ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు మైలవరం శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పూరగుట్టలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అవసరమై న రహదారులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188